# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 26 అక్టోబర్ 2025 | 16 పేజీలు




## కళలకు కల్పవృక్షం రామప్ప



రామప్ప శిల్పకళా నైపుణ్యం అద్భుతం: త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ

2లో

# పెద్ద ఆసుపత్రిలో శ్వాస కొరత



2లో

- పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లు
- ఇద్దరు పసిపిల్లలకు ఒకే ఆక్సిజన్ సిలిండర్
- కేర్ టెకర్ లేకుండా బయటికి పంపిన వైనం
- డాక్టర్ల తీరు పై మండిపడుతున్న ప్రజలు



వరంగల్ సిటీ ప్రభాతవార్త : వరంగల్ పెద్ద ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం మరో సారి బయట పడింది.ఇద్దరు పసిపిల్లల ప్రాణాలపై డాక్టరు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వరంగల్ ప్రజలు మండిపడుతున్నారు.



2లో

ఐటిడిఏ కొత్త భవన నిర్మాణానికి

# స్థల పరిశీలన...

## శంకుస్థాపనకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రాతో కలిసి కొత్త భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు.

# అస్తవ్యస్తంగా ట్రాఫిక్!!

- అవస్థలు పడుతున్న పట్టణ ప్రజలు
- ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు
- బస్టాండ్ చౌరస్తాలో అడ్డదిడ్డంగా పార్కింగ్
- రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్‌తో వాహనాలకు ఇబ్బందులు
- రోడ్డుపై ఎక్కడా కనిపించని పోలీసులు

పరకాల ప్రభాత వార్త : పరకాల పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు, రోజుకు పెరుగుతుంది. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనాదా రులు రాంగ్ రూట్లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎదుట వచ్చే వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో పరకాల లో అసలు పోలీసులు ఉన్నట్టా..? లేనట్టా..? అని పలువురు వాహనదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు వీపరీతంగా పెరగడం ప్రధాన చౌరస్తాల్లో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా మారింది.



2లో

- పనులకు వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశాలు
- ప్రాధాన్యత క్రమంలో పనులు



# అభివృద్ధి అడుగులు

## పనులకు నిధులు

- మార్చి నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక
- మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- మారనున్న పట్టణ స్థానిక సంస్థల రూపురేఖలు

2లో

స్థానిక సంస్థలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలి టీల పదవీ కాలాలు ముగియడం తో కొంతకాలంగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగు తుంది. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు కోర్టు ఆదేశాలతో బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. దీంతో కొంతకాలంగా అభివృద్ధి పనులు వెనక పట్టు పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి స్థానిక సంస్థలకు రావలసిన నిధులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. గ్రామ పంచా యతీలకు 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం 2024 జులై 3న ముగిసింది. జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం జూలై 4న ముగిసింది. నాటినుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





# పెద్ద ఆసుపత్రిలో శ్వాస కొరత

**పిల్లల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లు**

**ఇద్దరు పసిపిల్లలకు ఒకే ఆక్సిజన్ సిలిండర్**

**కేర్ టెకర్ లేకుండా బయటికి పంపిన వైనం**

**డాక్టర్ల తీరు పై మండిపడుతున్న ప్రజలు**

వరంగల్ సిటి అక్టోబర్25 ప్రభాతవార్త : వరంగల్ పెద్ద ఆస్పత్రిలో వైద్యుల నిరక్ష్యం మరోసారి బయటపడింది.ఇద్దరు పసిపిల్లల ప్రాణాలపై డాక్టరు నిరక్ష్యంగా వ్యవహరించడంతో వరంగల్ ప్రజలు మండిపడుతున్నారు. బీమదేవలపల్లి మండలం కొత్తకొండ ముత్తారం గ్రామానికి చెందిన మురళి యొక్క కూతురు దీపిక నెల 15 రోజులు వయసు శుక్రవారం ఎంజిఎం కు వచ్చారు.అలాగే డోర్నకల్ మండలం గొర్లచెర్ల గ్రామానికి చెందిన రాము యొక్క కుమారుడు వయసు నాలుగు నెలలు ఈ ఇద్దరి పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఎంజిఎం ఆస్పత్రికి తీసుకువచ్చారు.పసిపిల్లల ఆరోగ్యం పరిశీలించిన డాక్టర్లు ఆస్పత్రిలో చేర్చుకోవడం జరిగింది. ఈ ఇద్దరు పిల్లలను ఒకే బెడ్లో ఉంచి చికిత్స అందివ్వడమే కాకుండా,ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఇద్దరు పసిపిల్లలను కేర్ టేకర్ లేకుండానే కుటుంబ సభ్యులే ఆక్సిజన్ సిలిండర్ అమర్చుకొని పిల్లలను వైద్య పరీక్షల నిమిత్తం బయటికి తరలిస్తున్నారు.పెద్ద ఆస్పత్రి యొక్క డాక్టరు,సిబ్బంది నిరక్ష ్యంగా వ్యవహరించిన తీరు పై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ ఘటనపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కళలకు కల్పవృక్షం రామప్ప

**రామప్ప శిల్పకళా నైపుణ్యం అద్భుతం: త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రామప్పలోని ప్రతి ఒక్క శిల్పం ఆనాడు నిర్మించిన కాకతీయుల కళ నైపుణ్యానికి అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ పేర్కొన్నారు.వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు. ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి శ్రీ సి. ప్రభాకర్ పుష్ప గుచ్చముతో ఆహ్వానం పలికారు. అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సందర్శించారు. ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ రామప్ప చరిత్రను వివరించారు. చైర్మన్ హేమంత్ వర్మ మాట్లాడుతూ రామప్ప శిల్పాలలో కళాత్మక వైభవం ఉట్టిపడుతున్నటు నిర్మించారని అన్నారు. యునెస్కో గౌరవం దక్కిన రామప్ప రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు. చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న శిల్పకళాకృతులకు మరో రూపమే రామప్ప అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల రామప్ప ను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం లక్నవరం సస్పెన్షన్ వంతెనపై విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వర్ రావు, ఏడిఈ వేణు గోపాల్, విజిలెన్స్ ఎస్ఐ పురుషోత్తం, ఏ.ఈ రమేష్, కిషోర్ ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఐటిడిఏ కొత్త భవన నిర్మాణానికి

# స్థల పరిశీలన...

**శంకుస్థాపనకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త** ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా తో కలిసి ఐటిడిఏ కొత్త భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ స్పోర్ట్స్ స్టేడియం వద్ద అనువైన స్థలంను గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటిడిఏ భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవనం నిర్మాణం కొరకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.అంతకుముందుఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించినారు.ఏటూరు నాగారంలోని ఐటిడిఏ గిరిజన భవనంలో శంకర నేత్రాలయ ఎంఈఎస్యు హైదరాబాద్, సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. శిబిరంలో చికిత్స చేయించుకోవడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి వివరాలు తెలుసుకున్నారు. కంటి పరీక్ష కేంద్రం వద్ద వైద్యులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. తన సొంత ఊరి కోసం హీరో సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను కలెక్టర్ సంజోష్ ను అభినందించారు. ప్రతి ఒక్కరు సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఇప్పటి వరకు కంటి చూపు పొర చికిత్స పరీక్షల కోసం 590 మంది పరీక్షలు చేయించుకున్నారని, వారిలో 110 మంది శస్త్ర చికిత్సకు అర్హులు అయ్యారని సంజోష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సినీ నటుడు సంజోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, తహసిల్దార్ జగదీశ్వర్,నిర్వాహకులు సంజోష్, ఉపేంద్ర రాచుపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా ట్రాఫిక్!!

**అవస్థలు పడుతున్న పట్టణ ప్రజలు!!**

**ప్రమాదాల భారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు!!**

**బస్టాండ్ చౌరస్తాలో అడ్డదిడ్డంగా పార్కింగ్!!**

**రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్‌తో వాహనాలకు ఇబ్బందులు!!**

**రోడ్డుపై ఎక్కడా కనిపించని పోలీసులు**

**పరకాల ప్రభాత వార్త :** పరకాల పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు, రోజుకు పెరుగుతుంది. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనాదారులు రాంగ్ రూట్లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎదుట వచ్చే వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో పరకాల లో అసలు పోలీసులు ఉన్నట్టా..? లేనట్టా..? అని పలువురు వాహనదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు వీపరీతంగా పెరగడం ప్రధాన చౌరస్తాల్లో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా మారింది. చౌరస్తాల్లో సిగ్నల్ లేకపోవడం, కనీసం పోలీసులు కూడ ఉండకపోవడంతో నాలుగు వైపుల నుండి వచ్చే వాహనాలు ఎదురెదురుగా వస్తున్న కొన్ని సందర్భాల్లో ఢీకొన్న సంఘటనలు కూడ ఉన్నాయి. ముఖ్యంగా ఆర్టిసీ బస్టాండు ఎదురుగా సాయంత్రం అయిందంటే వాహనాలు రోడ్డుపైనే అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండు ఎదురుగా చాయ్ హోటళ్లు, బేకరీలు ఉండడంతో కార్లు, ఆటోలు రోడ్లపైనే నిలుపుతుండడంతో ద్విచక్ర వాహనదారులు సైతంఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసి బస్సులు బస్టాండ్ నుంచి బయటకు వచ్చే సమయంలో రోడ్డు పైఆగి ఉన్న కార్ల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఫుట్‌ఫాత్ లను వ్యాపారులు, తోపుడు బండ్ల వారు ఆక్రమించడంతో వాహనాలు పెట్టుకునేందుకు స్థలం లేక రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఆటోవాలాలు ఇష్టారాజ్యాంగా రోడ్లపై నిలుపుతున్నారు. ఇదేమని ఎవరైన అడిగితే కయ్యానికి కాలు దువ్వుతున్నారు. బస్టాండు నుండి పాత ఎటిఎం సెంటర్ వరకు ట్రాఫిక్ సమస్య జఠిలమవుతుంది.అసలే పట్టణంలో సిగ్నల్ వ్యవస్థలేదు. కనీసం ట్రాఫిక్ఉన్న రద్దీగా చౌరస్తాలోనైన పోలీసులు ఉంటే సమక్యాస్త అయినా తగ్గే అవకాశం ఉందని పట్టణ వాసులుకోరుతున్నారు. ప్రధాన చౌరస్తాల్లో సాయంత్రంవేళ్ళలో పోలీసులను ఏర్పాటు చేసి రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు. బస్టాండులో నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చేవారు వివిధ పను నిమిత్తం మార్కెట్ కు వెళ్లే పాదచారలు బస్టాండుదగ్గర రోడ్డు దాటాలంటే ఇబ్బందులు పడుతున్నారు.పట్టణంలో ట్రాఫిక్ ను నియంత్రిచడంలో స్థానిపోలీసులు విఫలమవుతున్నారన్న ఆరోపణలువెలువెత్తున్నాయి. ప్రధాన చౌరస్తాలోనైనా పోలీసులు కనిపించకపోవడంతో వాహనదారులు ఇష్టారాజ్యాంగా వెళుతున్నారు. మైనర్లు సైతం రాంగ్ రూట్ లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎదురుగా వస్తున్న వాహనదారులను భయాందోళనకు గురి చేస్తున్నారు. యూటర్న్ తీసుకునే దగ్గర కూడ వాహనాలు నిలుపుతుండడంతో ఒక్కోసారి ట్రాఫిక్ జామ్ అవుతుంది. బస్టాండు దగ్గర ప్రయివేటు వాహనదారులు ప్యాసింజర్ లను ఎక్కించుకునేందుకు రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. ఇది పోలీసులు గమినిస్తున్న వారి జోలికి పోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టానుసారంగా వాహనాలు నిలపడం, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ తో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి బస్టాండు చౌరస్తాలో పోలీసులను ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య నియంత్రణ అవుతుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పరకాల పట్టణ ట్రాఫిక్ సమస్యపై పోలీసులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం..

# అభివృద్ధి పనులకు నిధులు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో మున్సిపాలిటీల చైర్ పర్సన్స్, కౌన్సిలర్ల పదవీ కాలము ఈ ఏడాది జనవరి 25న ముగిసింది. మున్సిపాలిటీలు సైతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. పట్టణాలలో అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు. నిధుల కొరత కారణంగా పట్టణాలను సుందరీ కరణంగా తయారు చేయాలనుకున్నప్పటికీ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆశించిన అభివృద్ధి జరగడం లేదు. ప్రత్యేక అధికారులు కూడా నిధులు లేని కారణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వము మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీలలో సమస్యల పరిష్కారానికి భారీగా నిధులు కేటాయించింది. రాష్ట్రంలో 138 మున్సిపాలిటీలకు గాను రూ. 2,780 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మున్సిపాలిటీలలో కొంతకాలంగా ముందుకు సాగని అభివృద్ధి పనులకు మోక్షం కలగనుంది. గత తొమ్మిది మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో మున్సిపాలిటీలు పనిచేస్తున్నాయి. కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీలలో పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఒక్కొక్క మున్సిపాలిటీకి రూ. 15 కోట్లు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ. 20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.2,780 కోట్లతో చేపట్టే మొత్తం 2,432 పనులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని వచ్చే ఏడాది మార్చినాటికి పనులన్నీ పూర్తి కావించాలని ఆదేశించారు. ప్రస్తుతము పురపాలక శాఖ ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇక వరుస ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే పురపాలక సంఘాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రభుత్వము నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించింది. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టనున్నారు. కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలలో సైతం అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రాష్ట్ర బడ్జెట్లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతోపాటు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి నుంచి కూడా ఈ నిధులు మంజూరు చేశారు. ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేసే విధంగా మార్గదర్శకాలు విడుదల చేసే పనిలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. నిధుల కొరతతో అధికారులు ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మున్సిపాలిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఫోకస్ పెట్టి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నిధులన్నీ ఖర్చు చేసి మున్సిపాలిటీలను అభివృద్ధి పదంలో నడిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము అధికారులను ఆదేశించింది. తాగునీటి సమస్య కూడా లేకుండా నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురవడంతో మున్సిపాలిటీల పరిధిలో రహదారులన్నీ దెబ్బతిన్నాయి. ఈ రహదారులను యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు చేయనున్నారు. పట్టణాల సుందరీకరణ పై ప్రభుత్వము ఫోకస్ పెట్టి నిధులు మంజూరు చేసింది. వచ్చే సంవత్సరం మార్చినాటికి మున్సిపాలిటీల రూపురేఖలు మారనున్నాయి.

# పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

## 80 యూనిట్ల రక్తం సేకరణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల (పీటీసీ)లో శనివారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారులను సీపీ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి.హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, రమేష్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీచైతన్య స్కాలర్ షిప్ పరీక్ష

### ఫీజు రాయితీతో కార్పోరేట్ విద్య

### శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

పదవతరగతి చదువుచున్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100శాతం వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను, బహుమతులను అందించడానికి కరీంనగర్ శ్రీచైతన్యలో నవంబర్ 2న స్కాలర్షిప్ టెస్ట్ ను నిర్వహించుచున్నట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ప్రతిభ, ఆర్థిక స్థోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటిజేఈఈ మెయిన్స్, నీట్ ఎప్సెట్ శిక్షణ తో పాటు ఇంటర్ విద్యను కార్పోరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశ్యంతో శ్రీచైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్ ను నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ మార్కుల ఆధారంగా వందశాతం వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో మొదటి బహుమతి ల్యాప్ టాప్, 2 నుండి 10వ ర్యాంకు వరకు బహుమతులు టాబ్స్, రివార్డులు అందజేస్తామన్నారు. ఈ స్కాలర్ షిప్ టెస్ట్ ను విజయవంతం చేయడానికి తల్లిదండ్రులకు, స్కూల్ యజయాన్యం సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రాల వివరాలను నవంబర్ 1వ లేదా అంతకుముందే విద్యార్థులకు తెలియజేస్తారని తెలిపారు. అసక్తి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చనీ, మరిన్ని వివరాలకు 98485 87584, 99123 49038, 9000993705 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



## పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టంలో సమర్థవంతంగా అమలు చేయాలి..

### నెలవారీ నేర సమీక్ష సమావేశంలో సీపీ గౌష్ ఆలం ..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పిటీషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని సిపి గౌస్ ఆలం అధికారులకు సూచించారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలో నెలవారి మేర సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం, సమావేశంలో పాల్గొన్న అధికారులకు కమీషనర్ గౌష్ ఆలం పలు కీలక సూచనలు చేశారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సీసీసీ ద్వారా వచ్చే పిటిషన్లపై త్వరితగతిన విచారణ జరపాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షి ంచాలన్నారు. ఎస్.హెచ్.ఓ.లు పోలీస్ స్టేషన్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డివిజన్‌ను సెక్టార్లు, సబ్‌సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, మాదక ద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, పీ.డీ.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం పాఠశాలలు, కళాశాలల్లో ఖియాంటీ డ్రగ్ కమిటీలనుఖి ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ట్రాఫిక్ నివారణ చర్యలను అనుసరించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి , మాధవి , శ్రీనివాస్ , శ్రీనివాస్ జి, వేణుగోపాల్ , విజయకుమార్, వాసాల సతీష్ లతో పాటు ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తగిలి రైతులకు తీవ్ర గాయాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు వ్యవసాయ పనుల్లో భాగంగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడిన ఘటనకు సంబందించిన వివరాలు స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన మురికి హరీష్, మల్లం కుమారస్వామి అను ఇద్దరు రైతులు శనివారం రోజున వ్యవసాయ పనుల్లో భాగంగా పశుగ్రాసం తరలించే పనుల్లో ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో వెంటనే ఇద్దరు కింద పడిపోయారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని వెంటనే 108 సహాయం తో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు వారు తెలిపారు. డాక్టర్లు తెలిపిన వివరాల ప్రకారం సదరు ఇద్దరు రైతుల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. పేద కుటుంబానికి చెందిన ఇద్దరు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రా మ స్థు లు కోరుతున్నారు.






## పేకాడుతున్న వ్యక్తులు అరెస్ట్

కొత్తగూడ అక్టోబరు 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలో ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద ఉన్న రూ. 17 వేలు, ఆరు సెల్ ఫోన్ లను సీజ్ చేసినట్లు ఎస్ ఐ రాజ్ కుమార్ తెలిపారు.

## గంగమ్మ గుడిలో గంట చోరీ

గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

గూడూరులోని గంగమ్మతల్లి ఆలయంలో ఉన్న కంచు గంటను దొంగలు అపహరించుకుపోయారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పట్టణంలోని పాకాలవాగు సమీపంలో నాలుగేళ్ల క్రితం యాదవ కుటుంబాల (ఎర్రగొల్ల) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి ఆలయానికి ఓ భక్తుడు తన వంతుగా కంచు గంటను బహుకరించాడు. కాగా ప్రతిరోజు లాగానే శనివారం ఉదయమే ఆలయానికి వెళ్లిన భక్తుడు గుడిలో గంట మాయమైన విశయం గుర్తించాడు. గతంలో కూడా ఈ ఆలయానికి చెందిన విద్యుత్ మోటారు దొంగలు ఎత్తుకుపోయారని, ఆ తర్వాత గత సంవత్సరం ఆలయ హుండీని కూడా పగులగొట్టి అందులో నగదు దొంగిలించుకుపోయారని, ఇప్పుడు రూ.12 వేల విలువగల గంటను అపహరించుకుపోయారని ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు.

## ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలను ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

క్రీడలతో విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం భగత్ నగర్ లోని స్వదేష్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, అకాడమీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి అండర్ 19 బాల బాలికల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యారంగంతో పాటు క్రీడారంగంలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహం అందించాలన్నారు. క్రీడారంగంలో నైపుణ్యం పొందడానికి కావలసినటువంటి వనరులను సమకూర్చి వాటిలో నిష్ణాతులుగా చేయాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. క్రీడారంగా అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తుందని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ అరుణ్ తేజ, పిఇటిలు పిడిలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.






# యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలి

-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ

-కాళేశ్వరంలో 2కె రన్ విజయవంతం

-జెండా ఊపి ప్రారంభించిన డిఎస్పి సూర్యనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు

-2కే రన్‌లో ఆసక్తి కనబరిచిన యువత

-ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందిన సతీష్, రాకేష్

మహదేవపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త






జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్స వాలలో భాగంగా కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్నింగ్ పోటీ విజయవంతమైంది. ముందుగా కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు జెండా ఊపి 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. 2కె రన్నింగ్ పోటీలో 8.1 నిమిషాలలో పరిగెత్తి ప్రథమ బహుమతి పొందిన రేవెల్లి సతీష్, 8.4 నిమిషాలలో పరిగెత్తి ద్వితీయ బహుమతి పొందిన ఇనుముల రాకేష్, తృతీయ బహుమతి పొందిన మహేష్‌లను కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి వారికి మెమోంటోలు అందజేశారు. అదేవిధంగా రన్నింగ్ పోటీలో పాల్గొన్న గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలకు నోట్‌బుక్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా డిఎస్పి, సిఐలు మాట్లాడుతూ..యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని, డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్య వైపు పయనించాలని కోరారు. ఈ రోజులల్లో సైబర్ నేరగాళ్ల మితిమీరి పోయారని, సైబర్ మోసాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.



పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ పోటీ విజయవంతం కావడానికి కృషి చేసిన యువతకు, సహకరించిన దేవస్థానం అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వర్తక సంఘం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

-మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్దిదారులు

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి పేదవారికి, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే ధృకృథంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాటారం మండలంలోని చింతకాని గ్రామంలో శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, హౌజింగ్ అధికారులతో పాటు ఇతరత్రా అధికారులు భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు మంత్రి శ్రీధర్‌బాబుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ రాజలింగం, సెక్రటరీ గడ్డం నాగరాజు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు గంధం ఇందిరా, బుర్రి మానస, మాజీ ఎంపీటీసీ కొసరి భాస్కర్, మాజీ సర్పంచ్ ఫిరోజ్ ఖాన్(బాబా), యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీనాయకులు దేవేందర్, రాకేష్, కార్తీక్, తిరుపతి, రాజు, హరి, నవీన్, ఇందిరమ్మ కమిటీ నాయకులు సత్యనారాయణ, వెంకన్న, ఎల్లయ్య, గోవింద్, సాంభిరెడ్డితో పాటు శ్రీలత, కిరణ్, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

మహముత్తారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్, మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో మహా ముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నర్సింగాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా కల్నేని దేవేందర్, ఉపాధ్యక్షుడిగా గాదె రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి దేవరాజ్, కార్యదర్శిగా వాంకుడోత్ పవన్, కోశాధికారిగా తిప్పనపల్లి సజన్, అధికార ప్రతినిధిగా కండెల దేవేందర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా గాదె లక్ష్మణ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, మాజీ వార్డ్ మెంబర్లు సంధి సుధాకర్, ఎన్నం నరేష్, నాయకులు పుల్లారెడ్డి, నీలం రవి, హాట్కర్ కిషన్, కనుకుల శంకర్, గొంతి సుమన్, యువజన కాంగ్రెస్ నాయకులు, మాడెం ప్రసాద్, మారుపాక రాజేంద్రప్రసాద్, వావిళ్ళ రవి, కొండ గొర్ల, కొండ నితిన్, పిట్టల రవి, గాదే మహేష్, జంగిడి రాజేష్, హట్కర్ రాకేష్, బెల్లంకొండ రాజబాబు, అడ్డూరి శేఖర్, హట్కర్ శేఖర్, కూన సురేష్, పోలం శ్రావణ్, ప్రశాంత్, పాల్గొన్నారు.

## గొర్రెల మందపై చిరుతపులి దాడి

-మూడు గొర్రెలు గల్లంతు..!

-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎఫ్ఆర్ఓ జాడీ స్వాతి

-భయం గుప్పిట్లో సమీప ప్రాంత అటవీ గ్రామస్థులు

మహముత్తారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పర్లపల్లి అటవీ ప్రాంతంలో మేడిపల్లి రామయ్యకు చెందిన గొర్రెల మందపై శుక్రవారం అర్ధరాత్రి దాడి చేసి రెండు గొర్రెలకు ఎత్తుకెళ్ళినట్లు తెలిపారు. మూడు గొర్రెలు గల్లంతు అయినట్లు బాధితుడు తెలిపారు. దీంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగ కాటారం రేంజ్ అధికారిణీ జాడి స్వాతి సంఘటన స్థలానికి పరిశీలించి చిరుతపులి దాడి చేసినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఈసంఘటనతో సమీప అటవీ గ్రామాల ప్రజలంతా ఉలిక్కి పడ్డారు. ఏక్షణాన ఏమవుతుందోనని భయం గుప్పిట్లో మగ్గుతున్నారు.

## కోటగుళ్ళను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్థులు

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను శనివారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన దంపతులు మిచెల్ రిచర్డ్, ఎలిజబెత్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను, శిల్పకళ నైపుణ్యాన్ని రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం ఇంగ్లాండ్ దేశస్థులు ఆలయ శిల్ప సంపదను ఆలయ ప్రాంగణంలోని శివ ద్వారా పాలక విగ్రహాలను ఫోటోలు, వీడియోలు చిత్రీకరించుకున్నారు. కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని వారు ఈసందర్భంగా అన్నారు.



## కుటుంబానికి భద్రత జీవిత భీమా

-భీమా చేయండి భరోసాగా నిలవండి

-సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగ ప్రసాద్

మహదేవపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో శనివారం జీవిత భీమా ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ..జీవిత భీమా ప్రతి కుటుంబానికి ఎంతో అవసరమని, కుటుంబంలోని ఒకరు జీవిత భీమా తప్పనిసరి చేసుకోవాలని అన్నారు. జీవిత భీమా చేయడంతో కుటుంబానికి భద్రతగా ఉంటుందని వారు తెలిపారు. భీమా చేసి కుటుంబానికి అండగా నిలవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, సేల్స్ మేనేజర్ రాజేష్ కన్నా, పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ రవి నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అచ్యుత్ రావు, మంథని మేనేజర్ రామకృష్ణ, డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ హరి కిరణ్, పిఆర్‌కె రెడ్డి, 300 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై వ్యాసరచన పోటీలు

మల్హార్‌రావు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొయ్యూరు ఎస్ఐ-2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్, దుబ్బపేట కెజీబీవి బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా సమాజ శ్రేయస్సు, శాంతి భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను విద్యార్థులకు వివరించారు. పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమించిన యువతి దక్కలేదని ఆత్మహత్య

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ప్రేమించిన యువతి తనకు దక్కడం లేదని ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ధర్మతండా గ్రామంలో నెలకొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన గోడ మహేష్(22) అనే యువకుడు సమీపంలోని ఓ తండాకు చెందిన యువతిని గత రెండు సంవత్సరాలుగా ప్రేమించావాడన్నారు. కాగా యువతి తల్లిదండ్రులు ఇటీవలే ఆమెకు వివాహం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. కాగా కొంత కాలంగా ప్రేమించిన యువతి తనను కాదని మరో వ్యక్తితో పెళ్లి చేసుకుంటుందని యువకుడు తీవ్ర మనోవేదనకు గురై క్షణికావేశంలో ఈ నెల 23న రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. కాగా వరంగల్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడన్నారు. మృతుని తండ్రి మోహన్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రుణాల రీషెడ్యూల్ చేసుకోవాలని నోటీసులు జారీ

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



చెన్నారావుపేట సహకార సంఘంలో తీసుకున్నటువంటి రుణాలను తిరిగి రెన్యూవల్ కోసం రైతులకు శనివారం డిమాండ్ నోటీసులు అందించారు. ఈ మేరకు సొసైటి సీఈవో రవి మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలో దీర్ఘకాలిక, మధ్యకాలిక రుణాలు పొందిన రైతులు తిరిగి మొత్తం చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని అలాగే స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు సైతం వాటిని రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రైతులు త్వరితగతిన చెల్లించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి సిబ్బంది రాఘవులు, రమేష్, శ్రీను, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ప్రస్తుతం వచ్చిలవిడిగా జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి గోపాల్‌రెడ్డి ఎఫ్ఎల్‌సి కోఆర్డినేటర్ భాస్కరాచార్యులు అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు కళ్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు శనివారం సైబర్ క్రైమ్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వద్ద ఉన్న ఫోన్‌లకు వచ్చే మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడో ఉండి నేరగాళ్ళు యువతీ యువకులను వృద్ధులను లేనిపోని ఆశలు చూపి మోసం చేస్తారన్నారు. తమకు తెలియకుండానే బ్యాంకుల నుండి డబ్బులు పోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా యువతీ యువకులు, విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎలు హైమ, రమేష్, సుజాత, సంఘాల అధ్యక్షులు పుష్ప, సుజాత, శాంతకుమారి, ఏఈవో శశికుమార్, మమత, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, కీర్తన, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## డివైఎస్‌వోను సన్మానించిన పూల్లూరి శ్రీనివాస్‌గౌడ్

నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవాం



వరంగల్ జిల్లా నూతన ఇన్చార్జి యువజన, క్రీడల అధికారిగా నియమితులైన ఓ సిటీ స్టేడియం డివైఎస్‌వోఛాంబర్ యందు బాధ్యతలు చేపట్టిన బి.అనిల్ కుమార్ గౌడ్‌ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఆర్ యూనివర్సిటీ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్ట్ డా.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి, ఓసిటి స్టేడియం, నర్సంపేట మిని స్టేడియం అభివృద్ధికి కృషి చేయాలని, రాష్ట్ర ,జాతీయ స్థాయిలో వరంగల్ జిల్లా నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా క్రీడాకారులకు శిక్షణ ఇప్పించడానికి కృషి చేయాలని నూతన ఇన్చార్జి డివైఎస్‌వో అనిల్ కుమార్‌ని కోరారు. ఈ సందర్భంగా నూతన ఇంచార్జ్ డివైఎస్‌వో అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో స్టేడియాలు, క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం నర్సంపేట ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ , అథ్లెటిక్స్ కోచ్ ఉరుసుల శేఖర్ యాదవ్, కోచ్ లు సుమన్, లింగమూర్తి, కుమార్, సిబ్బంది మోనిక, రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఆటో దగ్ధం

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

నల్లబెల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు శుక్రవారం అర్ధరాత్రి రేకుల షెడ్డు క్రింద ఉన్న ప్యాసింజర్ ఆటో దగ్ధమైన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్థుల కథనం ప్రకారం ముచ్చింపుల గ్రామానికి చెందిన మహేష్ అనే ఆటో డ్రైవర్ శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో తన రోజువారి ఆటో కార్యక్రామాలను పూర్తి చేసుకొని తన ఇంటి పక్కన ఉన్న హనుమాన్ గుడి ముందు రేకుల షెడ్డు క్రింద ఆటోను ఉంచాడు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారు జామున సుమారు 3గంటల సమయంలో భారీ మంటలు పొగా రావడాన్ని గమనించిన స్థానికులు బాధిత మహేష్‌కు సమాచారం అందించడంతో పాటు మంటలు చల్లార్చేందుకు బకెట్లతో నీళ్లుపోసి చల్లార్చే ప్రయత్నం చేసినప్పటికి మంటలు అదుపులోకి రాకుండా ఆటో పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన ఎలా జరిగిందో తెలియక పోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కస్తూర్బా విద్యార్థిని

నల్లబెల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త




ఎస్‌జీఎఫ్ఐ అండర్ 19 రాష్ట్ర స్థాయి కాంపిటేషన్స్‌లో హైదరాబాద్‌లోని జీయాగూడలో జరిగిన పోటీలలో నల్లబెల్లి మండలం మల్లంపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న అజ్మీర మానస(55) కేజీల విభాగంలో మొదటి స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. వచ్చే నెల జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై 1-11-2025 నుండి 5-11-2025 హర్యానాలోని పానిపట్‌లో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల ఎస్ఓ ఆవుల సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని శాలువాతో సన్మానించి పాఠశాల బృందం, విద్యార్థులు అభినందించారు. ఉపాధ్యా బృందం, పీఈటీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు యాంత్రిక పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

రైతులకు వ్యవసాయ పనిముట్లు కోసం రైతు వేదిక దుగ్గొండి లో దరఖాస్తు చేసుకోవాలని ఏవో మాధవి ఒక ప్రకటణలో తెలిపారు. వాటి వివరాలు బ్యాటిరి స్పియర్స్ 129, పవర్ స్ప్రేయర్ 27,ట్రాక్టర్ పని ముట్లు, బ్రష్ కటర్స్ 02 పవర్ వీదర్లు 02, స్ట్రా బేలర్ 01,పవర్ టిల్లర్ 01కావలిసిన రైతులు రైతు వేదిక, దుగ్గొండి లో దరఖాస్తుకు సంప్రదించాలని, మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు, జనరల్ మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందని. అప్లికేషన్ తీసుకోవటానికి చివరి తేది ఈ నెల 30.10.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని, ఆసక్తి వున్నా రైతులు దరఖాస్తు ఫారం నింపి దానితోపాటు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌ను జత చేసి సమర్పించాలన్నారు.

## చెట్ల పొదలను తొలగించిన మాజీ ఎంపిపి

గార్ల,అక్టోబర్25,ప్రభాతవార్త:



మండలంలోని ముల్కనూరు గ్రామపంచాయతీ పరిధిలో రాళ్లకుంట కట్టపైన రహదారికి ఇరువైపులా చెట్లపొదలు పెరుకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడకుండా మండల మాజీ ఎంపిపి మాలోతు వెంకట్‌లాల్ తన సొంత ఖర్చులతో జేసిబి సహాయంతో చెత్తను తొలగించి వేశారు. ప్రజల సౌకర్యార్థం పనులు చేయడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలి

గార్ల,అక్టోబర్25,ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ప్రజలు ఆదరించాలని బిఎస్పి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్ననాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఎస్పి పార్టీ గార్ల మండలంలోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నిజమైన నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో యువత ముందుకు రావాలని తెలిపారు. ఓట్ ఫర్ బెటర్ యూత్.. ఓట్ ఫర్ రియల్ డెవలప్‌మెంట్ అనే నానుడిని ప్రజల్లోకి తీసుకెళ్లాల కృషిచేద్దామని అప్పుడే మనం కలలు కన్న నిజమైన యువ భారత్, వికాసిత్ భారత్‌ని చూడొచ్చని అన్నారు. యువత ముందుండి పోటీలో నిలిచి ప్రజల పక్షాన రాజకీయాల్లో గెలిచి ప్రజా ప్రతినిధులుగా ప్రశ్నించే గొంతుగా మారి గ్రామాభివృద్ధిలో భాగంగా యువత ముందుండి నడిపించాలన్నారు.

## కోటగడ్డ శివాలయంలో నాగుపాము ప్రత్యక్షం

బయ్యారం,అక్టోబర్25,ప్రభాతవార్త:



మండలంలోని కోటగడ్డలోని కాకతీయుల నాటి శివాలయంలో నాగుల చవితిరోజు భక్తులకు నాగుపాము దర్శనమివ్వడంతో భక్తులు పూజలు నిర్వహించారు. శనివారం భక్తులు పాలుపోసి పూజలు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా నాగుపాము దర్శనమిచ్చింది. అక్కడకు వచ్చిన నాగుపామును భక్తులు చూసి తరించిపోయారు. పురాతన కాలంలోని కాకతీయుల కాలం నుండి పూజలందుకుంటు భక్తులు కోరిన కోర్కెలు తీరుతాయనే నమ్మకంతో అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడకు వస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

# కోతుల సమస్య పరిష్కరించాలి

**కోతుల నుండి పంటలను, ప్రజలను రక్షించాలి**
**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం యందు ధర్నా**
**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

కోతుల సమస్యను పరిష్కరించాలని, పంటలను, ప్రజలను రక్షించాలని, శనివారంతాహసిల్దార్ కార్యాలయం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొంది రాజేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కోతుల సమస్య ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కర్రలేకుండా మనిషి తోడు లేకుండా ఇంటి నుండి బయటకు వచ్చే పరిస్థితి




లేదని, కోతుల నుండి ప్రజలకు ప్రాణభయం ఉందని, ఇప్పటికే గ్రామంలోపసర, గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రతి నెల 120 నుంచి 150 వరకు కోతులు కరిచాయని, కేసులు వస్తున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తెలిపారు. దాదాపు 2000 మందికి పైగా కోతులు కరవడం జరిగిందని, వీరికి ఆరోగ్య ఖర్చులు చాలా అవుతున్నాయని, కొంతమంది వృద్ధులు కోతుల బారినపడి చనిపోవడం జరిగిందని, ప్రభుత్వం దీనిని చిన్న సమస్యగా కాకుండా ప్రజలకు ఉన్నటువంటి సామాజిక సమస్యగా చూస్తూ, దీనిపై ఒక చట్టం తీసుకువచ్చి కోతుల నిర్మూలన చేయాలని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఇది రాష్ట్రవ్యాప్త సమస్య అని ఎమ్మెల్యేలు మంత్రులను మన గ్రామాలకు వచ్చినప్పుడు కోతుల సమస్యపై నిలదీయాలని,వీటి సమస్యపై కృషి చేయాలని ప్రతి గ్రామం నుంచి వినతి పత్రాలు అందజేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రజలు పార్టీలకతీతంగా ఉద్యమంలో పాల్గొనాలని భవిష్యత్తులో చలో కలెక్టరేట్ ఉద్యమం చేపడుతామని, ఆ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల తాహసిల్దారు కి వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రం తీసుకొని స్థానిక తాహసిల్దార్ మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. (20) రోజుల క్రితం కోతుల సమస్యపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని,కోతుల సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటారని, తాహసిల్దార్ ధర్నాలు పాల్గొన్న ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిల్లా చిట్టిబాబు, ఎర్రదనమ్మ, గుండు రామస్వామి, బుర్ర శ్రీనివాస్, కావ కోటేశ్వరరావు, గుండు లెనిన్, నిమ్మల బిక్షం, వెంకటేశ్వరరావు, శీను, శ్రీరామోజు,సువర్ణ, వర్ధం అప్పమ్మ, లావుడియా అచ్చమ్మ, మంచాల కవిత ,కడారి నాగరాజు, అంబాల మురళి, కోటి, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

## పాలంపేట లోని కేన్ రక్షిత ప్రాంతాన్ని సందర్శించి, అధ్యయనం చేసిన వాగ్దేవి విద్యార్థులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;



హనుమకొండ వాగ్దేవి డిగ్రీ !! పిజి కళాశాల వృక్షశాస్త్ర విభాగ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా పాలంపేట గ్రామ శివారులోని కేన్ రక్షిత ప్రాంతాన్ని సందర్శించి, సమగ్ర అధ్యయనం గావించారు. ఈ సందర్భంగా కేన్ మాన్ ఆఫ్ తెలంగాణ డా. సుతారి సతీష్ విద్యార్థులకు కేన్ మొక్కల ప్రాముఖ్యత, కేన్ ప్రాంతం ఏ రకంగా జీవవైవిధ్యం తో కూడి వున్నది, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని ఈ మొక్కల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా, విద్యార్థులు రామప్ప ఆలయం, సరస్సు లను సందర్శించారు. ఆలయ గైడ్ విజయ్ రామప్ప ఆలయ విశిష్టత, కాకతీయుల శిల్ప కళా నైపుణ్యం, గొలుసు కట్టు చెరువుల గూర్చి విద్యార్థులకు వివరించారు. అనంతరం, ఏటూరునాగారం అభయారణ్యం, బ్లాక్బెర్రీ ఐలాండ్ లను సందర్శించి, దేశీయ మొక్కలు, జీవావరణంలో అడవుల పాత్ర, జీవవైవిధ్యత, ఔషధ మొక్కలు, గిరిజన జాతులు స్థానిక మొక్కలను వివిధ రోగాలను నయం చేయడానికి వాడే విధానం, వంటి విషయాలపై అవగాహన విద్యార్థులకు డా. సతీష్ అవగాహన కల్పించారు. ఈ క్షేత్ర పర్యటనలో అధ్యాపకులు డా. హరేందేర్ రెడ్డి, కవిత, రమేష్, యాకూబ్ పాషా, మోహన కృష్ణ, సురేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తాం

**తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

ప్రభాతవార్త వాజేడు

ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. శనివారం వాజేడు మండలంలో పర్యటించిన ఆయన మండలంలోని ఇందిరమ్మ పైలెట్ ప్రాజెక్టు గా ఎంపికైన టేకులగూడెం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను స్థానిక తహశీల్దార్ తో కలిసి పర్యవేక్షించారు. టేకులగూడెం గ్రామంలో మంజూరైన 106 ఇళ్లను పరిశీలించి రావలసిన బిల్లులపై ఆరా తీశారు. గ్రామంలో ఏదైనా సమస్యతో బిల్లులు ఆగిపోయిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిల్లులు వచ్చే విధంగా ప్రయత్నం హామీ ఇచ్చారు. ఇంకా



మంజూరు కానీ ఇల్లు ఏమైనా ఉంటే వెంటనే మంజూరు గ్రామస్తులకు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్క పేదవారికి ఇల్లు కట్టించాలని దృఢ నిశ్చయంతో ఇందిరమ్మ పథకం ప్రారంభించిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చే విధంగా తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని వివిధ సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మండలంలో అధికారికంగా పర్యటించిన నేపథ్యంలో మండల అధికారులు, ఫారెస్ట్ అధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. టేకులగూడెం, కొత్త టేకులగూడెం గ్రామాల నుండే కాకుండా మండలంలోని పొదెం వీరయ్య అనుచరులు భారీగా తరలివచ్చి ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రమోళి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, గిర్దావర్ కుమారస్వామి, హౌసింగ్ ఏఈ ఇసాక్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లె దేనార్జున్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూనెం రాంబాబు, దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, వత్సవాయి జగన్నాథరాజు మురహరి, కట్ల నరసింహ చారి, దాట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగ



వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;

అత్యంత భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగను మహిళలు వైభవంగా జరుపుకున్నారు శనివారం రోజు నాగుల చవితి సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి పల్లె, లక్ష్మీదేవి పేట, నల్లగుంట, పాలంపేట, రామంజపూర్, నర్సాపూర్, పాపయ్యపల్లి గ్రామస్తులు ఆయా గ్రామాల్లో శివారులో గల పుట్టలలో పాలు పోసి తమ భక్తి ప్రావస్యాన్ని చాటుకున్నారు పాలంపేటలో గల రామప్ప దేవాలయం తో పాటు గ్రామ శివారులో గల బ్రహ్మ క్షేత్రం వద్ద గల నాగదేవతకు రామంజపూర్ ,గుంటూరు పల్లి, పాలంపేట గ్రామ మహిళలు క్షేత్రం వద్దనున్న పాముల పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ వైద్య శిబిరం ఏర్పాటు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 25;




మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల ములుగు !! ఏటూరు నాగారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ప్రమీల గారి ఆధ్వర్యం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక దత్తత గ్రామమైన చిన్నబోయినపల్లి లో ఏడు రోజుల పాటు నిర్వహించే ఎన్ఎస్ఎస్ శిబిరమును 50 మందివిద్యార్థులతో శనివారం ప్రారంబిం చారు. చిన్నబోయినపల్లి గ్రామ పెద్దల సమక్షంలో మొదటి రోజు లో భాగంగాఆశ్రమ పాఠశాల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలి నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసినఆరోగ్య శిబిరం లో వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ అస్మిపా , మరియు సిబ్బంది తో పాటు కళాశాల ఎన్ ఎస్ ఎస్ సభ్యులు ఆర్.మంజుల, ఎ.జ్యోతి, ఎం.సుకన్య, ఫిజికల్ డైరెక్టర్ అరుణ మరియు కేర్ టేకర్ సరిత పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఓపెన్ హౌస్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరును సిబ్బంది విధులతో పాటు విధివిధానాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల కార్యక్రమం చేపట్టారు పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ, బహుమతులను అందజేయనున్నట్లు ఎస్సై రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

మణుగూరు, ప్రభాత వార్త, అక్టోబర్ 25:

మణుగూరు మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కు సంబంధించి మణుగూరు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు పట్టణానికి చెందిన సందువట్ల కృష్ణారెడ్డి శనివారం సాయంత్రం పాల్వంచ వెళ్లి సెకండ్హ్యాండ్ కారు టీఎస్ 28 బి 2169 నెంబర్ గల కారు కొనుగోలు చేసుకొని తిరిగి మణుగూరు వస్తున్న క్రమంలో తోగ్గూడెం వద్ద కారు అతివేగంగా రావడం వలన ప్రమాదవశాత్తు అదుపుతప్పి చెట్టుని బలంగా ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుడు క్రిష్ణారెడ్డి ని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు . కృష్ణారెడ్డి భార్య సందువట్ల సబిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు పోలీసులు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంతన్న పాలన

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లె

## లక్ష్యం : జయరాం రెడ్డి



మంగపేట అక్టోబర్25, ప్రభుతవార్త.

ఆనాటి రోజుల్లో ఇందిరమ్మ పాలనా విన్నాం ఈనాడు చూస్తున్నాం. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడకుల అశోక్ సూచనల మేరకు, మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుసేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశానికి ముఖ్య అతిధిగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూగత పదేండ్ల కాలంలో కల్వకుంట్ల కుటుంబ హిట్లర్ పాలనా లో గోస ఎట్లా ఉండే ఈనాడు ప్రజా ప్రభుత్వం లో అభివృద్ధి పరిపాలన ఎట్లా వున్నది అనేది రాష్ట్ర ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలి అని విన్న వించుకుంటూ అదేవిధంగా, రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ముందు చూపుతో ప్రతి పల్లెల్లో వాడ వాడన సీసీ రోడ్డులకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పదం లో ముందుకు నడవలనే సంకల్పం తో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం సీఆర్ఆర్ గ్రాంట్ నుండి సుమారుగా 74,43 కోట్ల మంజూరు చేయడం జరిగింది ఇందులోమంగపేట మండలం కు మండల కేంద్రం లోనుండి సెంట్రల్ లైటింగ్ తో పాటు ళి!!తీ రోడ్డు బస్ స్టాండ్ వరకు 2 కోట్ల 93 లక్షల రూపాయలు, 13,28 లక్షల రూపాయలు కత్తిగూడెం గ్రామం నుండి అఖినేపల్లి మల్లారం వరకు బీ టీ రోడ్డు సుమారుగా రూపాయలు 4 కోట్ల 55 లక్షల రూపాయల వరకుకొత్తూరు మొట్లగూడెం నుండి బొంబాయి గూడెం మధ్యలో బ్రిడ్జికి రూపాయలు 6 కోట్ల, అదేవిధంగా గ్రామాలలో సుమారుగా రూపాయలు 4,90 లక్షల మొత్తం గా 18 కోట్ల, 18 లక్షలు రూపాయలుమంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,రాష్ట్ర సమాచార, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి, రోడ్లు, భవనాలు సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, అటవీ శాఖ, దేవాదయ శాఖ ల మాత్యులు కొండా సురేఖమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ తరుపున తెలియజేస్తూ,ప్రజా ప్రభుత్వ సర్కార్ ఏర్పాటు జరిగిన సందర్భం నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యి ప్రజా శ్రేయస్సు కోసం ఆనాడు ఇందిరమ్మ పాలనా మళ్ళీ వచ్చింది అని ప్రజలంతా గుర్తు చేసుకుంటున్నరు అని గత పాలకులు కొత్త గా పెండ్లి జరిగిన తర్వాత అల్లుడు కూతురు ఎడావుండాలి అందరికి ఇండ్లు కట్టిస్తాం అని చెప్పి ఎవ్వరికి ఇవ్వని చరిత్ర వారిది రేవంత్ రెడ్డి పాలన అని అర్హులు అయినా ప్రతి కుటుంబానికి ఈ ప్రభుత్వం లో ఒక్కో నియోజకవర్గం కు 3,500 ఇండ్ల తో పాటుగా ్ర్కు తరుపున అదనంగా మరో 1,000 ఇండ్ల ను మంజూరు చేయించి పేదవాని కన్నీరు తుడిచిన ఘనత కాంగ్రెస్ పార్టీది, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పదేండ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వని బీఆర్ఎస్ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు తో పాటుగా పేర్లు యాడ్ చేయడం కూడా అవకాశం కల్పించారు, అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ, రెండు లక్షల పంట ఋణమాఫీ, సన్న వడ్లకు క్వింటా కు రూపాయలు 500, బోనస్, మహాలక్ష్మి ్మ పథకం కింద ర్నాష్ట్ర లో వున్నా ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 5లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంపు, విద్య భరోసా కింద ఉన్నత చదువు కు వెళ్లే విద్యార్థులకు పెట్టుబడి సాయం, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలకు లబ్ధిజరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తో ముందు కు సాగుతుంది, అదేవిధంగా ములుగు జిల్లా లో నూతనంగా మల్లంపల్లి మండలం, మెడికల్ కాలేజీ కి స్థల సేకరణ, ములుగు మున్సిపాలిటీ, అత్యాధునిక బస్ స్టాండ్, ఏటూరునాగారం కు బస్సు డిపో, ఫైర్ స్టేషన్, మార్కెట్ యార్డ్, కరకట్ట నిర్మాణం, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నది అని అయన వివరించారు ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కారుపోతులు నర్సయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయతుళ్ళ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మల్లూరు దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, సీనియర్ నాయకులు..మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, బసరికాని నాగార్జున, సురేందర్, ఏంపల్లి విరస్వామి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## మద్యం షాపుల టెండర్ల ఆదాయం 55 కోట్ల 89 లక్షలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



2025 27 సంవత్సరాలకు గాను ఏ4 మద్యం షాపులు 2025 27 సంవత్సరాలకు సంబంధించిన ధరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 23 న ముగిసింది.భూపాల్ పల్లి ఎక్సైజ్ యూనిట్ లోని మొత్తం 59 మద్యం షాపులకు గాను 1863 దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో ప్రభుత్వానికి 55 కోట్ల 89 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది.భూపాల్ పల్లి ఎక్సైజ్ యూనిట్లో అత్యధికంగా మల్లంపల్లి గ్రామం, మండలం మద్యం షాపుకు 77 దరఖాస్తులు వచ్చాయి. అక్టోబర్ 27మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ లోని ఇల్లెందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ లో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ రాహుల్ శర్మ సమక్షంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భూపాల్ పల్లి ఎక్సైజ్ యూనిట్ లో మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ తేదీఅక్టోబర్ 27న ఉదయం 9 గంటలకల్లా ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ నందు వారికి కేటాయించిన సీట్లలో హాజరు కావాలని సంబందించిన శాఖ అధికారులు తెలిపారు. ధరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రిసిప్ట్ కం ఎంట్రీ పాస్ ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని భూపాలపల్లి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి పత్రికా ప్రకటణ ద్వారా తెలిపారు.

## కర్కోటకస్య నాగస్య దమయంత్యా నలస్యచ

**-కాళేశ్వరంలో ఘనంగా ఘనంగా నాగుల చవితి వేడుకలు**

**-పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న భక్తులు**

మహదేవపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైన నాగులమ్మ దేవాలయం వద్ద కార్తీక మాసంలో వచ్చే కార్తీక శుద్ధ చవితి నాడునాగుల చవితి జరుపుకోవడం ఎంతో పుణ్యప్రదము అని ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫనీంద్ర శర్మ అన్నారు. నాగుల చవితి పర్వదినాన పుట్ట మట్టిని చెవి దగ్గర పెట్టుకుంటే వినికిడి సమస్యలు తొలగిపోతాయని, నాగుల చవితి రోజున ఉపవాసం చేసి స్వామివారికి నివేదించిన నువ్వులు, బెల్లంతో చేసిన చిమ్మిలి, చలిమిడి ప్రసాదాన్ని భక్తులు స్వీకరిస్తే చలికాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అర్చకులు తెలిపారు. నాగుల చవితి రోజున “కర్కోట కస్య నాగస్య దమయంత్యా నలస్య చ ఋతుపర్ణస్య రాజర్షే : కీర్తనం కలి నాశనమ్ అనే శ్లోకాన్ని పఠిస్తే కలి దోశ నివారణ అవుతుందని అర్చకులు సూచించారు. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నాగులమ్మ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎస్ మహేష్, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, భక్తజనం, తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదాం

**-భూపాలపల్లిలో అవగాహన సదస్సు..**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదామని మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ అన్నారు. జిల్లా సంక్షేమాధికారి జి.మల్లేశ్వరి ఆదేశాలతో మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఏర్పాటు చేస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూపాలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం మాదక ద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం పట్ల వివరించారు. అనంతరం మాట్లాడుతూ..మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని, అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై, ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే డయల్ 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి డ్రాయింగ్ కాంపిటీషన్స్, ప్రతిజ్ఞ ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# నాగులమ్మ ఆలయం వద్ద ఘనంగా నాగుల చవితి వేడుకలు

**-జన ప్రవాహంగా మారిన నాగులమ్మ ఆలయం**

**-ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసిన భక్తజనులు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగులమ్మ ప్రెస్‌క్లబ్ సభ్యులు**

మల్హర్‌రావు, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండల వ్యాప్తంగా శనివారం నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. నాగుల చవితిని పురస్కరించుకొని ఉదయం నుండే కొయ్యూరు నాగులమ్మ ఆలయంలో మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పుట్టకు పాలు పోసి నైవేద్యం సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. నాగుల చవితి పండగ నేపథ్యంలో కొయ్యూర్‌లోని దట్టమైన అడవి ప్రాంతంలో ఉన్న నాగులమ్మ ఆలయానికి కాటారం, భూపాలపల్లి, మహదేవపూర్, వరంగల్, పెద్దపల్లి, మంథని, గోదావరిఖని తదితర పట్టణాల నుండి భక్తుల రాకతో దట్టమైన అడవి ప్రాంతంలో నాగులమ్మ ఆలయం జన ప్రవాహంగా మారింది. నాగుల చవితి సందర్భంగా నాగులమ్మ ప్రెస్ క్లబ్ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రీ ప్రైమరీ, పియం శ్రీ విద్యను
అంగన్‌వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలి
అంగన్‌వాడీలకు కనీస వేతనం, పెన్షన్ చెల్లించాలి
అంగన్వాడీ హనుమకొండ జిల్లా 2వ మహాససిఐటియు రాష్ట్ర
కార్యదర్శి రాగుల రమేష్



**అక్టోబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హన్మకొండ జిల్లా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) 2వ మహాసభలు రాంనగర్ సుందరయ్య భవనంలో శనివారం శోభారాణి, జోష్నా, ప్రేమలత అద్యక్షతన జరిగింది. ఈ మహాసభలను ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూపోషన్ ట్రాకర్ యాప్ లో ఎఫ్ ఆర్ ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) విధానాన్ని రద్దు చేయాలని, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ (ప్రైం మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) విద్యను అంగన్వాడి సెంటర్స్ లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థ పని చేయడానికి మంచి ఇంటర్నెట్ సిగ్నల్ అవసరమనవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్స్ సరిగా లేకపోవడం వల్ల ఆహార పంపిణీలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానం వల్ల గర్భిణీ స్త్రీలు, పిల్లల ముఖ చిత్రాలు సేకరించడం, ఆధార్ లింక్‌తో ఓటీపీ ధృవీకరణ వంటి వాటివలన డేటా దుర్వినియోగం, సైబర్ మోసాల ప్రమాదం పెరిగే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీ టిచర్ల సమయం వృధా అవడమే కాకుండా కండ్లమీద, మెడల మీద ఒత్తిడి పడి అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. లబ్ధిదారుల సమయం కూడా వృధా అవటం మూలాన ప్రభుత్వం పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ !! హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే సమ్మక్క మాట్లాడుతూ పియం శ్రీ విద్యను, ప్రీప్రైమరీ విద్యను కేవీ, నవోదయ వంటి స్కూల్స్‌కు అప్పజెబితే, పిల్లలు అంగన్వాడి సెంటర్స్ లో నిర్వహించే పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ కోల్పోతారన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు చదువుతో పాటు ఆహారం, ఆరోగ్య సంరక్షణ కలిపి ఇస్తాయి, ఇది పిల్లల ఆకలి, ఆరోగ్య సమస్యలను తగ్గిస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చిన్న పిల్లల చదువు బోధనలో శిక్షణ పొంది ఉండి ఇప్పటికే ఎంతో నైపుణ్యం గడించి ఉన్నారన్నారు. అందుకే కేవలం అంగన్‌వాడీ వ్యవస్థ వలననే పేద పిల్లలకు ప్లే వే పద్ధతిలో విద్య, అరోగ్య రక్షణ, పోషకాహారం అందుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం పియం శ్రీ విద్యను, ప్రీ ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ సెంటర్లకే అప్పజెప్పాలని, ఐసిడిఎస్ ను పర్మినెంట్ చేస్తూ అంగన్వాడి సెంటర్లకు అన్ని రకాలైన మెరుగైన ఆధునిక సౌకర్యాలు కల్పించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఐసిడిఎస్ ప్రభుత్వపరం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు.ఈ మహాసభలలో హనుమకొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షురాలు కే రమాదేవి, ప్రధాన కార్యదర్శి జోష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ శోభారాణి, కోశాధికారి శ్రీలేఖ, ఉపాధ్యక్షులు కె.జమున హైమావతి,ప్రసన్న, రజిత,ఉమాదేవి,వసంత సహాయ కార్యదర్శులు అనిత,రమాదేవి, నిర్మల, రాజేశ్వరి, తిరుమల, స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభ.. భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

కిక్కిరిసిన ఆలయాలుపుట్టల్లో పాలుపోసి
నాగదేవతకలకు పూజలు చేసిన భక్తులు

**పరకాల అక్టోబర్ 25 (ప్రభాత వార్త)**

నాగుల చవితికి హైందవ సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. చవితి నాడు నాగదేవతలను ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుతాయన్నది హిందువుల నమ్మకం. నాగుల చవితి ని శనివారం పరకాల డివిజన్ వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రధాన ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.పరకాల డివిజన్ లోని పలుగ్రామాలలో శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు జరుపుకున్నారు. వేకువజామున అభ్యంగ స్నానం ఆచరించి పుట్టల వద్దకు తరలి వెళ్లారు. ఆయా పుట్టల వద్ద పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి తమ ఇష్టదైవాన్ని ప్రార్థించుకున్నారు. పాలతో పాటు కోడిగుడ్లు, పిండి పదార్థాలు పుట్టలో వేసి నమస్కరించి కున్నారు. మహిళలు



పుట్టమన్ను తాకి ఆయురారోగ్యాలతో సౌభాగ్యంగా జీవించేలా దీవించాలని నాగ దేవతను కోరుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల సహజసిద్ధంగా ఏర్పడిన మట్టి పుట్టలు కరవయ్యాయి. దీంతో పలుచోట్ల శివాలయాల వద్ద నిర్మించిననాగదేవతల విగ్రహాల కు పూజలు నిర్వహించారు. నర్సక్కప ల్లె, ఊరుగొండ గ్రామాల్లో నాగుల చవితి పూజలు ఘనంగా నిర్వహించారు.

# విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం

జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్
పరకాల అక్టోబర్ 25 (ప్రభాత వార్త)



విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తు విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం నిర్వహిస్తోందని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. శనివారం పట్టణంలోని శారద విద్యాలయ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి ఎస్ఎఫ్ఐలో సభ్యత్వం తీసుకుని విద్యార్థి ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు.ఫిజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కనికరం చూపని కాంగ్రెస్ రేవంత్ వైఖరిని ఖండించారు. రియంబర్స్మెంట్ రాక, ఫీజులు కట్టే స్తోమత లేక ఉన్నత చదువులకు ఇబ్బందుల దృష్ట్యా కొందరు పేరెంట్స్ అప్పులు తెచ్చి కాలేజీ ఫీజులు కడుతున్నారన్నారు. మెజారిటీ నిరుపేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి పైచదువులు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం విద్యార్థులపై సర్కారుకు వున్న వివక్షకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ మెస్ చార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల దృష్ట్యా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేక ప్రభుత్వ హాస్టళ్ళ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, తక్షణమే పాత బకాయిలు విడుదల చేయాలని, వసతిగృహాలకు భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కార్యదర్శి ప్రేమ్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ విద్యార్థులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**.పరకాల అక్టోబర్ 25 (ప్రభాత వార్త )**



పరకాల మున్సిపల్ 17వ వార్డు పరిధిలోని మల్లారెడ్డి పల్లి కాలానికి చెందిన సాంబరాజు రజినీకాంత్ ఇటీవల మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో శనివారం ఆ కుటుంబాన్ని 17వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి టిఆర్ఎస్ నేతలతో కలిసి పరామర్శించారు. మృతుని కుటుంబానికి యాబై కిలోల బియ్యాన్ని అందజేశారు.అనంతరం అయన మాట్లాడుతూ వార్డు పరదిలో పేద ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ దృష్టికి తీసుకెళ్తే తోచిన సహాయం అందిస్తామన్నారు.మృతుని కుటుంబసభ్యులు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి,వార్డు కమిటీ సభ్యులు ఎంసాని అశోక్,రాయబారపు అనిల్, మహమ్మద్ అల్తాఫ్, ఎండి షాహిన్,ఎండి జరీన,నూగురి సారంగపాణి, రాస మల్ల రాజు,ప్రభాకర్, ఓర్సు మహేష్,జింకల వెంకటస్వామి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు గ్రూప్ I గ్రూప్ 2 సాధించిన పద్మశాలి యువతకు అభినందన సభ

**అక్టోబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘము, ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పద్మశాలి జర్నలిస్టుల సంఘం, వరంగల్ జిల్లా సంయుక్త అద్వర్యం లో గ్రూప్ 1!!2 సాధించిన పద్మశాలి యువతకు నేడు 26.10.2025 ఆదివారం రోజున ఉదయం 11.00 గంటలకు హన్మకొండ జిల్లా పరిషత్ హాల్ లో అభినందన సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్, పద్మశాలి జర్నలిస్ట్ ల సంఘం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి వల్లాల వెంకటరమణ లు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమము తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా మరియు పద్మశాలి జర్నలిస్ట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాచిట్ల పార్థసారధి, ఐఏఎస్ (రిటైర్డ్) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల "పూర్వ" కమీషనర్ హాజరుకానున్నారనని తెలిపారు. ఈ సందర్భంగాగ్రూప్ 1!! గ్రూప్ 2 సాధించిన పద్మశాలి యువత"అభినందన సభ" కు హాజరు కాగలరని కులబాంధవులకు పిలుపునిచ్చారు.

## ముఖ్య నాథ స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవానికి కడియం కు ఆహ్వానం



ధర్మసాగర్ అక్టోబర్ 25 (ప్రభాతవార్త) :ముప్పారం గ్రామంలోని చారిత్రాత్మకమైన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయంలో మహా శివుడిని పునఃప్రతిస్థాపించి 2 సంవత్సరాలు పూర్తి అవుతున్నందున దేవస్థానం ట్రస్టు దాతల సహకారంతో శ్రీ ముఖ్యనాథస్వామి ద్వితీయ వార్షికోత్సవాలు ఈ నెల 27, 28, 29 తేదీలలో నిర్వహిస్తున్నదున స్టేషన్ ఘనపూర్ ఎం ఎల్ ఏ మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ని దేవస్థానం పునఃప్రతిష్టాపన వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి సంపత్ కుమార్ సహాయ కార్యదర్శి మగ్రిపల్లి రాజు ప్రధాన సలహా దారులు సులుగూరి భిక్షపతి గుళ్ళ కొమురయ్య దారపు ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

# తాళిని ఎగతాళి చేసిన ఆలీ

**భర్తను పిల్లలను కాదని ప్రియుడితో పయనం**

**కామంతో కళ్ళు మూసుకుని కుటుంబానికి దూరమై**

**ఇంటికి దీపమయ్యే ఇల్లాలే శాపమై**

**కట్టుకున్న భర్తనే కడ తేర్చాలని చూసింది**

వరంగల్ సిటీ అక్టోబర్25 ప్రభాతవార్త

ఇంటికి దీపం కావాల్సిన ఇల్లాలు అదే ఇంటికి శాపంగా మారింది. భర్త ప్రేమను పొందాల్సిన భార్య ప్రియుడితో పయనమై ఇంటి పరువు తీసింది. కష్ట సుఖాల్లో తోడు నీడగా ఉండాల్సిన భార్య కామంతో భర్తనే కడ తేర్చాలని చూసింది. భార్య వేధింపులు తాళలేక ఓ భర్త పోలీసులను ఆశ్రయించిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. దాదావు పద్నాలుగు సంవత్సరాలు కలిసి జీవించిన నిండు కాపురాన్ని మరిచి కామంతో కళ్ళు మూసుకుని కన్నపిల్లలను, కట్టుకున్న వాన్ని కాదని వేరే కాపురం పెట్టిందని ఓ భర్త తన గోడును పోలీసు లకు చెప్పుకున్నాడు. భర్త తెలిపిన వివారాల ప్రకారం దుగ్గొండి మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తనను ఐదు సంవత్సరాలుగా తన భార్య ఇబ్బందులకు గురి చేస్తుందని పిర్యాదు చేసాడు. ఏ దిక్కు లేని అత్త మామకు ఆరోగ్య సమస్యలు, దహన సంస్కరణల కోసం లక్షలు ఖర్చు చేశానని తెలిపారు. భార్య చెల్లెను బిడ్డగా భావించి పది లక్షలు ఖర్చు చేసి అంగరంగ వైభవంగా పెళ్లి చేశాడు. కుటుంబం భాధ్యతలు భుజాన వేసుకుని మామకు చెందిన ప్రభుత్వ ఉద్యోగం (కాంట్రాక్టు) భార్యకు ఇప్పించాడు. సంతోషంతో



సంసారం సాగిపోతుంది అనుకునే సమయంలో తన భార్య కాలాయముడుగా మారి కడతేర్చాలని చూస్తుందని వాపోయాడు. కామంతో కళ్ళు మూసుకుని కన్నబిడ్డలను, కట్టుకున్న వాన్ని కాదని ఒక సంవత్సరం నుండి వరంగల్ లోని కాశిబుగ్గలో ప్రియుడుతో కాపురం పెట్టిందని తెలిపారు. సమాజానికి తల ఒంపు తీసుకువచ్చే పనులు చేస్తున్న తన భార్యను ఎలాగైనా చట్టం ముందు నిలబెట్టి తనకు తన పిల్లలకు జరిగిన అన్యాయంపై పోరాటం మొదలు పెట్టాడు. అనుకోకుండా రెండు రోజుల క్రితం వేరే వ్యక్తితో ఉన్న తన భార్యను ప్రత్యేక్షంగా పట్టుకొని పోలీస్ రక్షణ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా కామంతో కళ్ళు మూసుకుని తనకు, తన పిల్లలకు కట్టుకున్న భార్యగా, ఓ బిడ్డకు తల్లిగా ఈ సమాజంలో తల ఒంపు పనులు చేస్తుంటే ఏలా బ్రతకాలి అంటూ కన్నీరు మున్నీరైన సంఘటన పలువురుని భావోద్వేగానికి గురి చేసింది.




## భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటీ అక్టోబర్ 25 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి ఆర్ ఓ విజయలక్ష్మి తో కలిసి వర్ధన్నపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. మండలంలోని తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా, లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణిత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షి స్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

చిల్పూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :



శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం ప్రారంభం కావడంతో వివిధ గ్రామాలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం వేంకటేశ్వరస్వామి వారి వార కళ్యాణం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో కళ్యాణాన్ని అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య వైభవంగా కన్నుల పండువగా నిర్వహించి భక్తులు ఆనందంగా తిలకించారు. కార్యక్రమంలో భాగంగా దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేష్, వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజశేఖర్ ప్రత్యేకపూజలు చేశారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద దాతలు ఏపీలోని పల్నాడు వాస్తవ్యులు పులుకూరు కోటేశ్వరరావు- పద్మజ దంపతులు, వరంగల్ వాస్తవ్యులు రావర్తి శ్రీకాంత్-శిల్ప దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామప్ప కోటగుళ్లను సందర్శించిన ఇంగ్లాండ్ దేశస్థులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

రామప్ప దేవాలయం ఒక అద్భుతమైన కట్టడమని ఇంగ్లాండ్ దేశానికి చెందిన మిచెల్ రిచర్డ్ ఎలిజిబెత్ దంపతులు అన్నారు శనివారం పాలంపేట గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయంను సందర్శించి సంబరపడ్డారు ముందుగా శ్రీరామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు శిల్పకాతుర్యాన్ని గైడ్ గోరంట్ల విజయ ద్వారా తెలుసుకొని మంత్రముగ్ధులయ్యారు రామప్ప సరస్సులు బోటు షికార్ చేసి ఆనందపడ్డారు తర్వాత భూపాలపల్లి జిల్లా గణపురంలోని కోటగుళ్లను సందర్శించి గైడ్ ద్వారా దేవాలయ చరిత్రను తెలుసుకొని గొప్ప అనుభూతి చెందారు



## ప్రజలకు నాణ్యమైన సేవలు అందచేయాలి

**కరెంట్,ఫారెస్ట్ అధికారుల గైర్హాజర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం**

**ఎంఈఓ కు నెలజీతం కట్ చేస్తానని హెచ్చరిక**

ఇనుగుర్తి అక్టోబర్ 25 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రహదారి నిర్మాణాలు సౌకర్యాలు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి డ్రైనేజ్ వ్యవస్థలు మరియు పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విపులంగా చర్చించారు అలాగే ఈ సమావేశానికి కరెంట్ మరియు ఫారెస్ట్ అధికారులు గైర్హాజర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు మొదటిసారి నిర్వహిస్తున్న మండల స్థాయి సమావేశానికి వారు హాజరు కాకపోవడం పై తమాషా చేస్తున్నారా అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు అలాగే మండల ఎంఈఓ జే రూపా రాణి సరైన సమాచారం అందివ్వటం లేదని విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారని ఇలాగే కొనసాగితే మీకు నెల జీతం కట్ చేస్తానని హెచ్చరించారు అనంతరం పలు గ్రామాల వారీగా పెండింగ్లో ఉన్న జీపి పనులపై సమీక్ష చేసి అవసరమైన నిధులను విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మరమ్మత్తులు బావుల పునరుద్ధరణ పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులు వేగవంతం చేయాలని సూచించారు అలాగే ఇందిరమ్మ బిల్లుల విషయంలో పంచాయతీ కార్యదర్శులు ఏదైనా అవినీతికి పాల్పడితే సహించనని పేదల కల సాకారం చేయడానికే ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏ చిన్న తప్పు జరిగినా క్షమించనని హెచ్చరించారు కాగా మండల స్థాయి అధికారుల సమావేశం పార్టీ కార్యక్రమంలా కొనసాగడం అధికారులను ప్రశ్నిస్తుండగా వాటికి నాయకులు పోటీపడి సమాధానం చెప్పడం కోసమేరుపు ఈ సమావేశం అనంతరం ఎంపీడీవో కార్యాలయం మరియు బాలుర వసతి గృహాన్ని నూతనంగా ప్రారంభించిన పోలీస్ స్టేషన్ ను ఎమ్మెల్యే సందర్శించారు కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,ఎంపీడీవో పార్థసారథి,ఎమ్మార్వో తరంగిణి, ఆర్టిఏ నెంబర్ రావుల మురళి,దిష మెంబర్ గుజ్జునూరి బాబురావు, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,ఏవో భూక్య మహేందర్, ఎస్సై జి కరుణాకర్,వివిధ గ్రామాల కార్యదర్శులు, జీపిఓ లో కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం

**తెలంగాణ రైతు సంఘం హనుమకొండ**

**జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి రాములు**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో.. మాట్లాడుతూ ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ధాన్యాన్ని కల్లాల వద్దనే నేలపై బస్తాలలో నిలువ చేశారు. వరి కోతలు దాదాపు 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. కోసిన ధాన్యాన్ని కల్లాల వద్ద ఆరబోసారు. వాతావరణం మార్పుల వల్ల వర్షాలు ఒక్కసారిగా కుండపోతగా కురుస్తున్నాయి. వర్షాల నుంచి వంటను కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ఆరబోసిన ధాన్యాన్ని ప్రతిరోజు సాయంత్రం తిరిగి కుప్పబోయడం తలకు మించిన భారంగా మారింది. ఇప్పటికైనా దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అదేవిధంగా సన్న రకం దాన్యాల బోనస్ పై క్లారిటీ ఇవ్వకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనస్ పై క్లారిటీ లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించేలా లేక కొనుగోలు కేంద్రాలకు తరలించేలా అనేక అనుమానాలతో ఉన్నారు. ప్రభుత్వం అధికారులకు యుద్ధ ప్రాతిపదికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, అలాగే బోనస్పై స్పష్టమైన ప్రకటన విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

# విద్యార్థులు పరిశుభ్రతపట్ల అవగాహన కలిగి ఉండాలి

## - వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్

*జనగామ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల ప్రాముఖ్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ తెలిపారు. శనివారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఉమెన్, జనగామ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు ఏడురోజుల స్పెషల్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా రెండవరోజు




జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు పరిశుభ్రత, దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మనం నిత్యజీవితంలో తప్పకుండా పరిశుభ్రతను పాటించాలని దాని ద్వారానే




మనము ఆరోగ్యంగా ఉండగలమని "ఆరోగ్యమే మహాభాగ్యం" అన్నారు. ప్రతీ ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల ప్రాముఖ్యత కూడా ఎంతో అవసరం అని తెలియజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.అరుణకుమారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌తో కలిసి పాఠశాల ఆవరణలోని కలుపుమొక్కలను తొలగింపచేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న, నాయకులు కాంసాని భాస్కర్‌రెడ్డి, సాదం మధుసూదన్, కారోబార్‌పాషా, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు వాసుదేవరెడ్డి మృతిపట్ల నివాళులు

*జనగామ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయులు కేమిడి వాసుదేవరెడ్డి మరణం తీరని లోటు అని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక గ్రెయిన్ మార్కెట్ రోడ్డులోని శ్రీఅరబిందో హైస్కూల్ పాఠశాలలో గత 35సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు కేమిడి వాసుదేవరెడ్డి అనారోగ్యంతో మరణించడం బాధాకరం అన్నారు. ఈసందర్భంగా వారి నివాసంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ ముస్త్యాల చందర్, సీనియర్ నాయకులు చెంచారపు కరుణాకర్‌రెడ్డి, జమాల్‌షరీఫ్, జగదీష్, రఘుగౌడ్, పూర్వ విద్యార్థులు యాసారపు కర్ణాకర్, దూసరి నాగరాజు, రాజు హాజరై నివాళులర్పించారు.



# కడియంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం..

## - ఎమ్మెల్యే కడియం, ఎంపీ కావ్యచిత్రపటాలకు పాలాభిషేకం

*రఘునాథపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకపోతుందని, కడియంతోనే అభివృద్ధి సాధ్యమని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్ అన్నారు.



శనివారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని అండర్‌పాస్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, కడియంశ్రీహరి నాయకత్వంలో రెండేళ్లలో 1400కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. కడియం శ్రీహరిని స్ఫూర్తిగా తీసుకొని అందరం ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, గొరిగి రవి, లోనే శ్రవణ్, జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మొహమ్మద్ బాషుమియా, తోటపూర్ రమేష్, పరమేష్, మండల ముఖ్యనాయకులు మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, నరేందర్, రామ కమిటీ అధ్యక్షుడు కడాయి రవి, కావటి భాస్కర్, చెంచు రమేష్ వివిధ గ్రామాల నాయకులు అధ్యక్షులు పాల్గొన్నారు.

# పల్లగుట్టలో సీఎంతోపాటు ఎమ్మెల్యే, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం

*చిల్పూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిల్పూర్ మండలంలోని పల్లగుట్టలో శనివారం పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో వారి నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ



ఎమ్మెల్యే కడియంశ్రీహరి, ఎంపీ కావ్య ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందడుగు వేస్తుందని ఈసందర్భంగా రూ.17.60 కోట్లతో పల్లగుట్ట క్రాస్ నుండి మల్లన్న గండి వరకు పల్లగుట్ట, కృష్ణాజి గూడెం, ఫతేపూర్, గార్లగడ్డ తండ గ్రామాల మీదుగా డబల్‌రోడ్డు, లింగంపల్లి నుండి అబ్దుల్ నాగరం వరకు రూ.2.5కకోట్లతో గోవర్ధనగిరి నుండి చిల్పూర్ వరకు, రూ.14.52 చిన్న పెండ్యాల నుండి తరిగొప్పుల వరకు, రూ.46.03లతో రాజవరం నుండి కిమాతండ వరకు, రూ.104.34 ట్రైబల్ బిటి రోడ్స్ వాచ్య తండా రూ.37.38 ఫకీర్ తాండ రూ.37.32 ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ రూ.110 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కడియం శ్రీహరి కృషి చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చిల్పూర్ మండల ముఖ్యనాయకులు, దేవస్థానం డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# అట్టహాసంగా ముగిసిన పురుషుల రెండవ దఫా క్రీడలు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల రెండవ దఫా క్రీడలు కాకతీయ యూనివర్సిటీ మైదానంలో అట్టహాసంగా ముగించారు. ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం, ప్రొఫెసర్ మనోహర్, ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్ అదేవిధంగా స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ టి.ఆశీర్వాదం పాల్గొన్నారు. దీనికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ ఎస్.కుమారస్వామి వ్యవరించారు. అదేవిధంగా మొత్తం




ఐదుక్రీడలలో ఖో ఖో మొదటి బహుమతి యుసీపీఈ కేయూ, రెండవ బహుమతి కేజీసీ, హెచ్ఎన్‌కె, బాల్ బ్యాడ్మింటన్ మొదటి బహుమతి వీసీపీఈ బొల్లికంట రెండవ బహుమతి టీజీ టీఆర్‌డీసీ మంగూరు, హ్యాండ్‌బాల్ మొదటి బహుమతి జీడీసీ నర్సంపేట, రెండవ బహుమతి. ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ఖమ్మం, సాఫ్ట్బాల్ మొదటి బహుమతి యుఎస్‌సీ హన్మకొండ, రెండవ బహుమతి ఎంఐఎంఎస్ మంచిర్యాల క్రాస్ కంట్రీ మొదటి బహుమతి కేజీసీ హన్మకొండ, రెండవ బహుమతి ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ఓవరాల్ ఛాంపియన్షిప కేజీసీ, హన్మకొండ కళాశాలలో విజేతలుగా నిలిచారు. ఇందులో దాదాపు 500మంది విద్యార్థులు ఉమ్మడి వరంగల్, ఖమ్మం,ఆదిలాబాద్ జిల్లాల నుండి పాల్గొన్నారు. క్రీడలతోపాటు కాకతీయ యూనివర్సిటీ జట్టును కూడా ఎంపిక జరిగాయని ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ ఎస్.కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తికేయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సోమన్న, సెక్రటరీ డాక్టర్ కే.సునీల్ రెడ్డి, కమిటీ సభ్యులు, వివిధ కళాశాల నుంచి వచ్చిన ఫిజికల్ డైరెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి

*నర్మెట, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

పశువులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశు పోషణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నర్మెట మండల పశువైద్యాధికారి డాక్టర్ కొర్ర జితేందర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందని, ఈ క్రమంలో బొమ్మకూరులో పశువైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం ఏర్పాటు చేసి 58పశువులకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జేవివో సుభద్ర, విఏ శివ నాగరాజు, గోపాలమిత్రలు నగేష్, శ్రీను, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త




మున్సిపల్ కార్మికులకు నెలకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్మికులతో నర్సంపేట మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీయూసీఐ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లలో, 128 మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కార్మికులు శానిటేషన్, ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21000/, ఇతర అలివేన్సులు 05 వేలు మొత్తం కలిపి 26,000/ చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600/ మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు తప్ప, జీతాలు పెంచడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఇన్సూరెన్స్ 20 లక్షలు, అంత్యక్రియల ఖర్చు 20వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ పథకాన్ని ప్రవేటు ఆసుపత్రులకు అనుసంధానం చేయాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న రక్షణ పరికరాలైన గ్లౌజులు, షూస్, టార్చ్ లైట్స్, ఆఫ్రాన్స్, మాస్కులు, సబ్బులు, నూనెలను అవుట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు. ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి, నేరుగా మున్సిపల్ శాఖ నుండి వేతనాలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిచో త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా కార్యదర్శి అద్దురి రాజు,లాలు, రాజు, లింగయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## సిద్దేశ్వర ఆలయంలో నాగుల చవితి వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దేశ్వర ఆలయంలో శనివారం నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని సిద్దేశ్వరుని ఆలయ అర్చకులు బిక్షమయ్యశాస్త్రి ప్రత్యేకంగా అలంకరించి పలు అభిషేకం నిర్వహించారు. అలాగే ఆలయంలోని నాగమయ్య విగ్రహం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం జలాభిషేకం పలు అభిషేక పూజలను చేపట్టారు. కంది విజయ గోపాల్ రెడ్డి, దివ్య, జ్యోతి, రాధా, మోనిక, గీత, రోజా, సంధ్య, మమత, కోమల, ఆమని, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంఘాలను నిర్వీర్యం చేస్తున్న మెప్మా ఏడీఎంసీ

**-కలెక్టర్‌కు ఫిర్యాదు**

నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో భాగంగా దివ్యాంగుల సంఘాలను భలోపేతం చేయాల్సిన ఏడీఎంసీ వహీదా సంఘాలను నిర్వీర్యం చేస్తుందని సహస్రాది వికలాంగుల పోదుపు సంఘం అధ్యక్షుడు కొంగ మురళి శనివారం జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు. ఆదర్శ టౌన్ విభిన్న ప్రతిభావంతుల సమాఖ్య నర్సంపేట టీఎల్ఎఫ్‌లో 27 దివ్యాంగుల సంఘాలు ఉన్నాయని వాటిలో కొన్ని సంఘాలలో ఏడీఎంఎస్ ఎస్కె వహీదా నిర్లక్ష్యంతో నిర్వీర్యం అవుతున్నాయని ఆరోపించారు. ఆదర్శ టీఎల్ఎఫ్ అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి టీఎల్ఎఫ్ ఆర్‌పి జి. ఊర్మిళ డబ్బులు దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. టీఎల్ఎఫ్ సమావేశాలు నిర్వహించకుండా ఎన్ని డబ్బులు ఉన్నవనే లెక్కలు, ఆడిట్ నివేదికలు చూపడం లేదని పలుమార్లు ఏడీఎంసీని అడిగినప్పటికి పట్టించుకోవడం లేదన్నారు. ఆర్‌పి ఊర్మిల, ఏడీఎంసీలు కలిసి సంఘాలను ముంచుతున్నారన్నారు. 27 సంఘాలలో పది సంఘాలు మాత్రమే సక్రమంగా నడుస్తు న్నాయన్నారు. మిగతా సంఘాలలో ఏడీఎంసీ వహీదతో కలిసి టీఎల్ఎఫ్ ఆర్‌పి ఊర్మిల డబ్బులు అప్పుగా తీసుకున్నారని, బ్యాంకులో డబ్బులు జమచేయకుండా సొంతంగా వాడుకుంటున్నారన్నారు. ఇట్టి విషయమై డీఎంసీకి చెప్పినప్పటికి పట్టించుకోలేదని అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఇప్పటికైనా దివ్యాంగుల సంఘాలకు న్యాయం చేసి అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు

నల్లబెల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



కార్తీకమాసంలో వచ్చే అమావాస్య తర్వాత వచ్చే చవితిని నాగుల చవితిగా విశ్వాసంతో భక్తులు నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా నాగమయ్య పుట్టకు ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగ వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ స్థలంలో ఉన్నటువంటి అభయనాగేంద్రస్వామి దేవాలయంలో వేకువ జామునుండే భక్తులు పోటెత్తి పుట్టలో పాలు పోయడంతో పాటు వినాయకసహిత సుబ్రహ్మణ్య, శివలింగం, జంట నాగేంద్రులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంతో పాటు మండలంలోని గుండ్లపహాడ్ శివాలయానికి సైతం భక్తులు పోటెత్తి ఆ పరమేశ్వరునికి ఆవుపాలతో ప్రత్యేక అభిషేకంతో పాటు పూజలు నిర్వహించి స్థానిక పూజారులు ప్రసాద వితరణ చేపట్టారు. కోరుకున్నవారికి కొంగు బంగారంగా వెలిసిన ఈ రెండు రాజరాజేశ్వరస్వామి ఆలయాలతో పాటు అభయనాగేంద్రస్వామి ఆలయంలో భక్తులు వేకువ జామునుండే పోటెత్తడంతో నాగుల చవితి పండుగ వాతావరణం నెలకొందని భక్తులు మండల ప్రజలు పేర్కొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈవో

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శనివారంమండల విద్యాధికారి భైరి సరళ సందర్శించారు. అనంతరం పాఠశాల రికార్డ్స్ తనిఖీ చేసి, తరగతి గది లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి తగు సూచనలు అందించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఇల్ల సూరయ్య, ఉపాధ్యాయులు పూదోట అనిల్‌కుమార్, మర్రి రాజు, మంజుల, కన్యదరా అనిల్ కుమార్, భూక్యా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మీడియా ఇన్చార్జిగా సామర్ల నరేష్

నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



నర్సంపేటలో బుధ్దారం గ్రామం గణపురం మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన సీనియర్ బహుజన ఉద్యమ నాయకులైన సామర్ల నరేష్‌ని బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మీడియా ఇన్చార్జిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా జన సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజన వర్గాల ప్రజల హక్కుల కొరకు నిస్వర్ధంగా నిరంతరం పనిచేస్తూ బహుజన మహనీయుల ఆశయాలను బహుజన ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతున్న సామర్ల నరేష్ సేవలను గుర్తించిన బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కమిటీ సామర్ల నరేష్‌ని పార్టీ రాష్ట్ర మీడియా ఇన్చార్జిగా నియమించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య మాట్లాడుతూ బహుజన మహనీయుల ఆశయాలు నెరవేరాలంటే నరేష్ లాంటి సీనియర్ బహుజన నాయకులు బహుజన రాజ్య స్థాపన లక్ష్యం కొరకు ముందుకు రావాలని పిలుపునిస్తూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ బహుజన వర్గాల పక్షాన నిలబడి పనిచేస్తూ ప్రతి ఒక్కరూ రాజకీయ ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా బహుజన్ రాజ్యాధికారం పార్టీ నిర్దిష్టమైన రాజకీయ ప్రణాళిక ఏజెండాతో పనిచేస్తుందని కావున బహుజన యువ నాయకులు మహిళలు కవులు కళాకారులు విద్యార్థులు ప్రతి ఒక్కరూ బహుజన రాజ్య స్థాపన కొరకు జరిగే రాజకీయ ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా పిలుపునిచ్చారు.

## వ్యవసాయ యాంత్రిక పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



రైతులకు వ్యవసాయ పనిముట్ల కోసం రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రజిత ఒక ప్రకటనలో కోరారు. బ్యాటిరి స్ప్రేయర్స్ 147, పవర్ స్ప్రేయర్ 31,ట్రాక్టర్ పని ముట్లు, బ్రష్ కట్టర్స్ 02 పవర్ వీడర్లు 01 మరియు స్ట్రాబేలర్ 02,పవర్ టిల్లర్ 01కావలిసిన రైతులు రైతు వేదిక, నల్లబెల్లి లో దరఖాస్తుకు సంప్రదించాలని, మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించగలరు.ఎస్సీ, ఎస్టీ రైతులకు, జనరల్ మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, ఇతరులకు 40శాతం సబ్సిడీ ఉంటుందని, అప్లికేషన్ తీసుకోవటం చివరి తేది ఈ నెల 30.10.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. ఆసక్తి వున్నా రైతులు దరఖాస్తు ఫారం నింపి దానితోపాటు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ను జత చేసి సమర్పించాలని తెలిపారు.

జయశంకర్ వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

టేకుమట్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మరణించిన. వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించారు. రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో కీ.శే. అంబీర్ స్వరూప, టేకుమట్ల మండల కేంద్రంలోని కీ.శే. మాచర్ల రమణయ్య, ఆరేపల్లి గ్రామంలో కీ.శే. పోతిగంటి లింగారావు, గరిమెళ్ళ పెల్లి గ్రామంలో కీ.శే. పెర్కారి కౌసల్య మరణించగా శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ సర్పంచులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, ఉద్దమారి మహేష్, చదువు మధుర మహేందర్ రెడ్డి, నల్లబెల్లి రమా రవీందర్, మండల నాయకులు బందెల నరేష్, ఆది రఘు, కొంగ్ర ఒడెలు, పసరగొండ లక్ష్మణ్, అంబరగొండ బాబురావు, గొల్లపల్లి రఘుపతి గౌడ్, మారం లింగారెడ్డి, దొడ్డ కోటి, గువ్వాడి లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, గువ్వాడి శివ, ఆటికాల సాంబశివరావు, సంపత్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిని సిసిఐ కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి

**గ్రామాల్లో చిల్లర కాంటాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు**

**మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు. "**

**పత్తి మద్దతు ధర రూ 8110. మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి.**

చిట్యాల, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



రైతులు ఉత్పత్తి చేసిన పత్తి ని సీసీఐ కేంద్రాల్లో విక్రయించి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు పొందాలని మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ రైతులు మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. 8 నుండి 12 శాతం తేమ మించకుండా పత్తి ఉత్పత్తులను సిసిఐ కేంద్రాలైనా శ్రీ ఆంజనేయ కాటన్ ఇండస్ట్రీ, మృగం కాటన్ ఇండస్ట్రీకు తీసుకు వెళ్లాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మద్దతు ధర క్వింటాల్ కు రూ 8110 ప్రకటించినట్లు చెప్పారు. అయితే పత్తి విక్రయాల కోసం పత్తి పంట నమోదు తప్పనిసరి చేయాలని కోరారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ కోసం క్యూఆర్ కోడిని స్కాన్ చేయాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ రైతులకు ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించేందుకు 180005995779 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా పత్తి విక్రయించే తేదీలను తెలుసుకొని మార్కెట్ కి వెళ్లాలని తెలిపారు. దీంతో రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలవబోవ ని, సమయం ఆదావుతుందని పేర్కొన్నారు. మొబైల్ నెంబర్ , ఆధా ర్ ల తో జతచేసిన బ్యాంకు ఖాతా నంబర్ కలిగి ఉండాలని సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగిందని మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ లు తెలిపారు. గ్రామాలలో అక్రమంగా చిల్లర కాంటాలు నిర్వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో సీసీఐ కేంద్రాల్లో కొంతమంది వ్యాపారస్తులు చొరబడి ఎలాంటి లైసెన్సులు లేకుండా అక్కడే కొనుగోలు చేపట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వ్యక్తులు కేంద్రాల వద్ద కొనుగోళ్ళు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. పత్తి కొనుగోళ్ల వద్ద రైతులు సీసీఐ అధికారులకు సహకరించి, మద్దతు ధరలను పొందాలని మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి కోరారు.

# కిశోర్ బాలబాలికలను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలి

**ఎంపీడీవో జయశ్రీ**

చిట్యాల, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



ప్రీ ప్రైమరీ స్కూల్ బాల బాలికలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్ వాడి కేంద్రాలలో చేర్పించాలని ఎంపీడీవో జయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని మూడవ కేంద్రంలో టీచర్లు భాగ్యమ్మ, అరుణ లు ఈసీసీ దే సందర్భంగా ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జయశ్రీ హాజరై మాట్లాడారు. మూడు ఏళ్ల నుండి ఆరు ఏళ్ల వయసు గల విద్యార్థులు పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పితే గుణాత్మకమైన విద్యను పొందుతారని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఆలస్యమైన టిఫిన్ ల భోజనాలు చేసి అనారోగ్యం బారిన పడే ప్రమాదాలు ఉన్నట్లు చెప్పారు. అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలలో తెలుగుతోపాటు ఆంగ్ల మాధ్యమంలో, ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ తరగతుల బోధనను అందిస్తున్నట్లు చెప్పారు. అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. అనంతరం విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

**సీఐ మల్లేష్**

**చిట్యాల పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్**

చిట్యాల, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తూ అమరులైన పోలీస్ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని సీఐ మల్లేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిలకు పోలీస్ స్టేషన్ వివరాలు, పోలీసుల పనితీరు విధులు, కేసులు, వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, రిసెప్షన్ వ్యవస్థ, డైరీలు , శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసుల పాత్ర గూర్చి అవగాహన కల్పించారు. అలాగే నిషేధిత డ్రగ్స్, గంజాయి రవాణా, షీ టీం పనితీరు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, నేరాల నియంత్రణ, సామాజిక భద్రత లాంటి అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు రక్షణ కవచంగా పనిచేస్తూ ఉంటారని తెలిపారు. నేటి బాల బాలికలే రేపటి పౌరులని, దేశ సేవ కోసం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసుల పాత్ర అనే అంశంపై విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సెకండ్ ఎస్సై హేమలత, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాదుల నివారణపై అవగాహన

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం అసంక్రమిత వ్యాదుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ 30ఏళ్ల వయసు దాటే సరికి అసంక్రమిత వ్యాదులైన బీపి, షుగర్, క్యాన్సర్‌ను స్క్రీనింగ్ ఏ విధంగా చేయాలని, ఏఏ పరీక్షలు నిర్వహించాలి, ఏ విధంగా కౌన్సిల్ ఇవ్వాలో చికిత్స ఏ విధంగా అందించాలో సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో రిజిస్టర్లు నిర్వహించాలని వివరించారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ రమేష్, డిపిసి గీత, శారద తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీస్ కార్పోరేషన్‌లో ప్రతిపాదనల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్25,ప్రభాతవార్త:



తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ వైస్ చాన్స్‌లర్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ట్రెనింగ్,ఎంప్లాయిమెంట్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ పథకంలో భాగంగా రాష్ట్రంలోని నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, ప్రభుత్వ అనుబంధ ప్రసిద్ధ శిక్షణ సంస్థల నుండి ప్రతిపాదనలను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అన్ని శిక్షణా సంస్థలు తమ ప్రతిపాదనలు, అవసరమైన పత్రాలను జిల్లా అల్ప సంక్షేమశాఖ కార్యాలయంలో నవంబర్ 6లోపు సమర్పించాలని తెలిపారు.

## కోటగుళ్ళ లో ఘనంగా నాగుల చవితి వేడుకలు

**-నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం**

**-భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి గణపురం మండలకేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నాగదేవుని పుట్ట వద్ద పాలు పోసి దీపాలను వెలిగించారు. కార్తీక మాసం నాగుల చవితి కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు నిర్వహించిన భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# హరితమిత్ర అవార్డు గ్రహీత వెంకన్నకు ఘన సన్మానం

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్25, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని వికాస్ జూనియర్, పారామెడికల్ కళాశాలలో ప్రెషర్స్, ఫెయిర్‌వెల్ వేడుకలను వికాస్ విద్యాసంస్థల అధినేత బిక్కి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఇంటర్మీడియెట్ విద్యాధికారి, ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కను దత్తత తీసుకొని మొక్కలు నాటాలని అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం నిషేదంలో



విద్యార్థుల పాత్ర కీలకం అన్నారు. భూగర్భ జలాలను కాపాడుకోవాలంటే ప్రతి ఇంట్లో రెండు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, ఇలా చేయడం వలన రాబోయే తరాలకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండా పుష్కలంగా నీరు ఉంటుందన్నారు. ఎక్కువగా ఆక్సిజన్ ఇచ్చే రేలా, తులసి, నేరేడు, కానుగ, వేప, చింత మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం అతిథులకు, విద్యార్థులకు మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరికిపండ్ల అశోక్, జానపద కళాకారుడు నరేష్, ప్రిన్సిపల్ వీరన్న, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బయ్యారంలో వైభవంగా నాగులచవితి వేడుకలు

బయ్యారం, అక్టోబర్25, ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని శ్రీకోదండరామాలయంలో కార్తీకమాస నాగుల చవితి సందర్భంగా జంట నాగేంద్ర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కృపతో నాగులచవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శనివారం భక్తులు జంట నాగులకు పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనాచార్యులు, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గాదె కృష్ణారెడ్డి, సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరరావు, వై ఎస్ రెడ్డి, సత్తిబాబు, తిరుపతిరావు, రాజేష్, మాధవరావు, శ్రీనివాస్, లింగయ్య, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటిడిఏ ముట్టడిని జయప్రదం చేయండి

బయ్యారం, అక్టోబర్25, ప్రభాతవార్త: తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(జాక్) ఆధ్వర్యంలో నవంబర్ 3న ఏటూరునాగారం ఐటిడిఏ ముట్టడిని జయప్రదం చేయాలని జాక్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కొత్తపేటలోని కొమురంభీం విగ్రహం వద్ద సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1976తర్వాత ఎస్టీ రిజర్వేషన్ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 75శాతం, డిఎస్పిలు, సీఐలు, కానిస్టేబుల్స్‌గా 80శాతం మంది ఉద్యోగాలు సాధించారన్నారు. లంబాడీలను నెత్తిన పెట్టుకున్న ప్రభుత్వ పాలకులకు బుద్దిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లంబాడీలకు రిజర్వేషన్‌లు కల్పిస్తూ ఆదివాసిల మనుగడ ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి బిడ్డ కొమురంభీం స్పూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాక్ గౌరవ సలహాదారు లక్ష్మయ్య, చైర్మన్ ప్రకాష్,వైస్‌చైర్మన్ ఆలెం కృష్ణ, కమిటీ సభ్యులు చీమల శివకుమార్, రాజేష్, పుల్లయ్య, శ్రీను, రామారావు, లక్ష్మీనారాయణ, రమేష్, భార్గవ్, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

గార్ల, అక్టోబర్25, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్మికులకు ఇబ్బందిగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సీఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు డిమాండ్ చేశారు. గార్లలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలో శనివారం ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌తో కలసి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాలని, పనిభారం తగ్గించి 8గంటల పనిదినాలను అమలు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని, ఆదివారం, జాతీయ,రాష్ట్ర పండుగలకు వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలని, 60సంవత్సరాలకు పైబడిన వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. రెండవ పిఆర్‌సిలో మినిమం బేసిక్ రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులను మాత్రం పిఆర్‌సి పరిధిలోకి తీసుకరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, ఐద్వా జిల్లా నాయకురాలు అలువాల సత్యవతి, చింత మౌనికలు పాల్గొని సౌహార్ద సందేశం ఇచ్చారు. ప్రజా నాట్యమండలి ముత్యాలు, రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలపించిన గీతాలు అలరించాయి. పాలడుగు సుధాకర్, రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, జిల్లా నాయకులు కుంట ఉపేందర్, అప్పిరెడ్డి, మండల అధ్యక్షులు పిడమర్తి దాస్, కార్యదర్శి దస్తగిరి, ఆయా జిల్లాలకు చెందిన నాయకులు, జీ.పి కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

గార్ల, అక్టోబర్25, ప్రభాతవార్త: మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామ పంచాయతీలో గ్రామస్తులు గ్రామ అభివృద్ధి విషయంలో, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై గ్రామ కార్యదర్శి బి.క్రాంతికుమార్‌పై పిర్యాదులు రావడంతో గార్ల ఎంపిడివో, డిపివోల ఆదేశాల మేరకు శనివారం విచారణ నిర్వహించారు. ఈ మేరకు విచారణ నివేదికను డిపివోకు సమర్పించాలని, కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలని గంగావత్ రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరసన చెపట్టారు. ఈ కార్యక్రమంలో నేతగాని మరియమ్మ, బుజ్జమ్మ, శివకుమారి, అరుణ, కమలమ్మ, మీన, ఉష, వెంకటమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మహిళ ఆత్మహత్యకు కారణమైన తండ్రి,కొడుకుల అరెస్ట్

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్25, ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సాంక్రియ తండాలో మహిళ ఆత్మహత్యకు కారణమైన తండ్రి, కొడుకును అరెస్ట్ చేసినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ టౌన్ పరిధిలోని సాంక్రియాతండాకు చెందిన ధర్మసోత్ వినోద్, అతని తండ్రి నారాయణతో కలిసి ఈ నెల 19న అదేతండాకు చెందిన లకావత్ విజయ అనే మహిళాపై అసభ్యకరంగా మాట్లాడి కొట్టిన విషయంపై మనస్థాపానికి గురై గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా చికిత్స పొందుతూ విజయ మృతిచెందింది. మృతురాలి కుమారుడు లకావత్ సిద్దు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆత్మహత్యకు కారణమైన ధర్మసోత్ వినోద్, నారాయణలను అరెస్ట్ చేసినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

## యువతిని మోసం చేసిన యువకునిపై కేసు నమోదు

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్25, ప్రభాతవార్త: పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని మోసం చేసిన యువకునిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి శనివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం దర్గాతండాకు చెందిన లకావత్ ఆనంద్ 22ఏళ్ల యువతిని గత ఐదు సంవత్సరాలుగా ప్రేమిస్తూ పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని ఇప్పుడు పెళ్లి చేసుకోవడానికి నిరాకరిస్తున్నాడని యువతి ఇచ్చిన పిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్25, ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని మిలటరీ కాలనీ, బీసీకాలనీ, మెడికల్ కాలేజి, గోపాల్‌నగర్, మూడుకోట్ల సెంటర్, నందమూరి నగర్, గోపాల్‌నగర్, జగన్ కాలనీ, లెనిన్‌నగర్, ఇందిరాకాలనీ, వడ్డెర కాలనీ, ధర్మన్న కాలనీ, సిగ్నల్‌కాలనీ, బ్యాంక్ కాలనీ, కృష్ణకాలనీలో 11కేవి లైన్‌కు తుగులుతున్న చెట్ల తొలగింపు పనుల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30గంటల నుండి 10గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని తెలిపారు.

## కోర్టుకు హాజరుకాని నేరస్థునికి రిమాండ్

బయ్యారం, అక్టోబర్25, ప్రభాతవార్త: మండలంలో వివిధ కేసుల్లో కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తిరుగుతున్న నిందితున్ని శనివారం పట్టుకొని అరెస్ట్ చేసినట్లు బయ్యారం ఎస్సై తిరుపతి తెలిపారు. మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన కందుకూరి వినోద్ కుమార్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇవ్వగా నేరస్థున్ని మహబూబాబాద్ సబ్‌జైల్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ శ్రీను పాల్గొన్నారు.



# అంగన్వాడిలలో నాణ్యమైన సేవలందించాలి : సిడిపిఓ కమలాదేవి

**తొర్రూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త**




అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన సేవలందించాలని తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కె.కమలాదేవి కోరారు. శనివారం మండల కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో ప్రాజెక్టు పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు మండలాల అంగన్వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కమలాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఎడ్యుకేషన్, హెల్త్, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాల పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, షెడ్యూల్ ప్రకారం ఆన్ లైన్ ద్వారా హాజరు వివరాలు పరిశీలించాలని, ఉదయం 9 నుండి 4 గంటల వరకు తెరిచి ఉంచాలని, పిల్లలు, గర్భిణీ, బాలింతలకు అందించే పోషకాహారంసకాలంలో అందించాలని, టైం టేబుల్ ప్రకారం ప్రీస్కూల్ కార్యక్రమాలు జరగాలని, పిల్లలకు జరిపే ఆకలి పరీక్ష వారికి ఇచ్చే ఆహారంపై సరైన దృష్టి పెట్టి సరైన విధంగా అందించాలని, పిల్లలకు మూడు రోజుల లోపు ఆకలి పరీక్ష నిర్వహించి మెడికల్ అసెస్మెంట్ కి పంపించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాలపై రూపొందించే కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, కోడిగుడ్లు, బాలామృతం, బియ్యం, ఆహార పదార్థాలు పిల్లలు, గర్భిణీ, బాలింతలకు సక్రమంగా అందించి పిల్లలకు బేసిక్ లెర్నింగ్ ఎడ్యుకేషన్ ను పూర్తిస్థాయిలో అందించేందుకు టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడి టీచర్లు పర్మిషన్ లేకుండా గైర్హాజరు కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓలు విజయలక్ష్మి శ్రీ.బి.సంకీర్తన, సూపర్వైజర్లు శ్రీదేవి, గౌస్య, సునీత, శోభ, నాగమణి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నార

# తొర్రూరు వార్త

## రెండు వేరువేరు కేసులలో ఇద్దరు వ్యక్తుల రిమాండ్

**ఇనుగుర్తి అక్టోబర్ 25 ప్రభాతవార్త**



మండలం పరిధిలోని రెండు వేరువేరు కేసులలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ పంపించారు స్థానిక ఎస్సై జి కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన సామల వెంకన్న మరియు సామల యాకన్న కు గతంలో భూమి తగాదాలు ఉండేవి అని అది మనసులో పెట్టుకొని సామల యాకన్న ఈనెల రెండవ తారీఖున తన అన్న అయిన సామల వెంకన్నను కొట్టి గాయపరిచాడని అడ్డుగా వచ్చిన సామల వెంకన్న కొడుకుని కూడా కొట్టగా అతని చేతి విరిగిందని సామల వెంకన్న ఫిర్యాదు పై కేసు నమోదు చేసి ఇట్టి కేసులో నిందితుడైన సామల యాకన్నను రిమాండ్ చేయడం జరిగిందని అలాగే కోమటిపల్లి గ్రామంలోని మారపాక జ్యోతి తన భర్త అయిన మారపాక జగన్ 16వ తారీకు రోజున అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తనని తన మెడకు ఉన్న పుస్తెల తాడుతో ఉరివేసి చంపడానికి ప్రయత్నించగా ఆమె తప్పించుకొని వచ్చి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చారని కేసు నమోదు చేసి నిందితుడైన మారపాక జగన్ ను రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు..

**-కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా చిలుముల అశోక్**

**-మేడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా రెడ్డి అనిల్**

**కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



కాటారం మండలం కొత్తపెల్లి, మేడిపెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపెల్లి, మేడిపెల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీలను నియమించినట్లు తెలిపారు.

-కొత్తపెల్లిఅధ్యక్షునిగా చిలుముల అశోక్, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల చిరంజీవి, ఉపాధ్యక్షులుగా కుంభం రవీందర్, ఎండి. ఇమ్రాన్, కార్యదర్శిగా మొగుర్ల బద్రి, కోశాధికారిగా అజ్మీరా రాజేందర్, అధికార ప్రతినిధిగా తోడే అనిల్ రెడ్డి, ప్రచార కమిటీ కన్వీనర్గా బీసుల మనోహర్లు అదేవిధంగా మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా రెడ్డి అనిల్, ప్రధాన కార్యదర్శిగా గుండ్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా పెరమల్ల శివకుమార్, వేల్పుల రాజేందర్, కార్యదర్శిగా గుంటి స్వామి, కోశాధికారిగా గుండ్ల నరేష్, అధికార ప్రతినిధిగా గుండ్ల రాకేష్, ప్రచార కమిటీ కన్వీనర్గా రెడ్డి మధుని నియమిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, అజ్మీర రఘురాం నాయక్, పాగే వీరమల్లు, తోడే మాధవ రెడ్డి, దాసరి సదయ్య, కుంభం రమేష్, పాగే ప్రేమ్ కుమార్, సుందిళ్ళ ప్రభుదాస్, చిట్యాల చంద్రయ్య, జాగిరి రాజబాబు, మేడిపల్లి కిరణ్, అజ్మీరా తిరుపతి, జాడి వినోద్ కుమార్, కాడవేన దేవేందర్, బోనగిరి శ్రీకాంత్, తోటపల్లి సంపత్, కొండ్ర శివ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీఎల్ క్రికెట్ టోర్నీకి టీ షర్ట్లు స్పాన్సర్

**మల్హర్రావు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మల్హార్రావు మండలంలోని వల్లెంకుంటలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న మల్హార్ క్రికెట్ లీగ్ టోర్నీలో ఆడుతున్న 11 టీం క్రీడాకారులకు శనివారం యువ జనతా ఫౌండేషన్ ప్రెసిడంట్, హై కోర్టు న్యాయవాది బుద్దార్థి నవీన్ టీ షర్ట్స్ స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం మెరుగు పరిచేందుకు, వ్యూహాత్మక ఆలోచనలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఫౌండేషన్ సభ్యులు సింగనవేణి సంతోష్, నార రాజశేఖర్, నవీన్ సలాడీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొయ్యూరు పోలీసుల విస్తృత తనిఖీలు

**మల్హర్రావు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**




మండలంలోని కొయ్యూరులో శనివారం కొయ్యూరు ఎస్ఐ-2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో మంథని-కాటారం ప్రధాన రహదారిపై పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. పలు అనుమానిత వాహనాలను నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారుల లైసెన్సులను, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ మోసిన్, మాచర్ల మధుకర్, టీజీ ఎస్పీ స్టాఫ్, మోత్కూరి భూపాల్, శ్రీవాసు, శివ పాల్గొన్నారు.

## పిఆర్టీయు(టిఎస్) సభ్యురాలు పద్మ కుటుంబానికి ఆర్థిక చేయూత..

**-సంక్షేమ నిధి నుండి రూ.ఒక లక్ష చెక్కు అందజేత**

**కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

పిఆర్టియు(టిఎస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్ల ఆదేశాల మేరకు ఎంపీపీఎస్ విలాసాగర్ పాఠశాలలో పనిచేస్తూ అనారోగ్యంతో పద్మ అకాల మరణం చెందిన వార్త తెలుసుకొని శనివారం పెద్దకర్మ రోజున తన సొంత గ్రామం నల్గొండ జిల్లాలోని చిట్యాల మండలం వాణిపాకల గ్రామంకు వెళ్ళి ఆమె మృతికి సంతాపంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేయడం జరిగిందన్నారు. పిఆర్టీయు(టిఎస్) సంఘంలో సభ్యురాలిగా ఉన్న ఆమెకు సంఘం యొక్క సంక్షేమ నిధి నుండి ఒక లక్ష రూపాయల చెక్కును వారి యొక్క నామిని అయిన తన భర్త యాదగిరి రెడ్డికి అందజేశారు. ప్రతి కార్యకర్తను పిఆర్టీయు(టిఎస్) సంఘం అన్ని రకాలుగా ఆదుకుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రవీందర్, ఎ. తిరుపతి, వి.సురేష్, రాజశేఖర్, గణపతి నాయక్లు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి థాయ్ కాండో క్రీడకు ఎంపిక

**నర్సింహులపేట అక్టోబర్ 25 ప్రభాతవార్త**



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన కొత్త ఎల్లయ్య,సమత దంపతుల కుమార్తె లావణ్య తెలంగాణ అండర్ 19 టైక్వాండో 40 కేజీల విభాగంలో జాతీయ టీంకు ఎంపికయింది. నవంబర్ నెలలో జమ్మూకాశ్మీర్ లో జరగబోయే నేషనల్ గేమ్స్ లో పాల్గొననున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. మారుమూల గ్రామం నుండి నేషనల్ టీంకు ఎంపిక కావడం పట్ల కౌసల్యదేవిపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రంథాలయ మాజీ ఛైర్మన్ ను పరామర్శించిన జిఎంఆర్ఎమ్ ట్రస్ట్ ఛైర్మన్

**భూపాలపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బుర్ర రమేష్ గారి ఇల్లు హైదరాబాదులోని నర్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది.. విషయం తెలుసుకున్న జిఎంఆర్ఎం ట్రస్ట్ ఛైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గౌతమ్ రెడ్డి బుర్ర రమేష్ గారిని పరామర్శించి అగ్ని ప్రమాదం యొక్క వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ మా పార్టీ సీనియర్ నాయకులు బుర్ర రమేష్ గారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితిలో అధర్య పడద్దని ధైర్యం చెప్పి వారి వెంట యూత్ ప్రెసిడెంట్ బుర్ర రాజు నాయకులు పాల్గొన్నారు.




## అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

### ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉద్యోగులు పారదర్శకంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల సక్రమ అమలు కృషి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కోరారు. కేసముద్రం రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీరాజ్, రెవెన్యూ, అటవీ, నీటి పారుదల, రోడ్డు భవనాలు, వైద్యశాఖ, మిషన్ భగీరథ పలు శాఖలపై సమీక్షి ంచారు. పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. మండలంలో మంజూరైన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి




చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్న వారికి చర్యలు తప్పవని, వారి ధోరణి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కొందరు అధికారులు సిబ్బంది ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద కార్యదర్శులు డబ్బులు వసూలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కొత్తగా నియామకమైన జిపిఓలు, కార్య దర్శులు గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని, పారద ర్శకంగా విధులు నిర్వహించాలని కోరారు. ప్రతి నెల తప్పనిసరిగా అధికా రులతో రివ్యూ నిర్వహిస్తానని, పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన జిపిఓలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీవో మెంబర్ రావుల మురళీ, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ పీసీసీ సభ్యుడు దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

కేసముద్రం అక్టోబర్ 25 ప్రభాతవార్త

స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ శనివారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మొక్కజొన్న, పత్తి,వరి మిర్చితో పాటు ప్రతి పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుంటుందని అన్నారు. ..కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీమండలంలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా మురళి నాయక్ అందజేశారు. రైతు వేదిక కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం కళ్యాణ లక్ష్మీ 15 మంది లబ్ధిదారులకు 1,501,740/ రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి తో పాటు పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

కొత్తగూడ అక్టోబర్ 25 ప్రభాత వార్త

మండలంలోని కర్నగండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బంగారి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం లో అకాల మరణం చెందగా



ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యం, రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్, బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, మాజీ వైస్ ఎంపీపీ కడబోయిన జంపయ్య, అధికార ప్రతినిధి ఇర్స రాజేశ్వర్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి కాయితోజు ఉపేంద్ర చారి గ్రామ పెద్దలు పుల్సాం వెంకన్న, మద్దెల ఇద్దయ్య, నర్సయ్య, తోలేం శ్రీకాంత్, తోలేం భాస్కర్, బంగారి రవీందర్ పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

కొత్తగూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, కోశాధికారి సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ



విద్యాజ్యోతుల పథకం కింద ఎస్టీ విద్యార్థులకు ఇస్తానన్న ప్రోత్సాహక నిధులు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల బకాయి స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఏజెన్సీ మండలంలో ఇంటిగ్రేటెడ్ గురుకులం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల ఎస్టీ విద్యార్థుల డిక్లరేషన్ లో పదవ తరగతి పాసైన గిరిజన విద్యార్థులకు 10 వేలు, ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు 15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25 వేలు,పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 1 లక్ష, ఎంఫిల్, పిహెచ్డి పూర్తి చేసిన విద్యార్థులకు 5 లక్షలు ఇస్తానన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక విద్యావ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షుడు దేవేందర్, విష్ణు,సుధీర్, సునీల్ ,భరత్, లోకేష్,దీపక్,మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో నాగులచవితి వేడుక

### శివలింగానికి అన్నపూజ కార్యక్రమం

గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

స్థానిక సనాతన శివాలయంలో శనివారం నాగులచవితి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర కార్తీమాసంలో వచ్చే నాగుల చవితి వేడుకలో భాగంగా ఆలయానికి మహిళా భక్తులతో సహా భక్తులు పెద్దెత్తున తరలి రాగా ఆలయ అర్చకులు నాగదేవతల విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. అభిషేకాలు జరిపి నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు పట్టారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పెద్ద పుట్టలో భక్తులు తెచ్చిన పాలను పోసి నాగదేవతకు మొక్కుకున్నారు. నాగుల చవితి సందర్భంగా శనివారం వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకోగా అర్చకులు పూజలు ప్రారంభించారు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం యదావిధిగా ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభంపై ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆలయంలోని గర్భగుడిలో ఉన్న శివలింగం వద్ద అభిషేకాలు,అన్నపూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేసారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటి ప్రతినిధులు గాదె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## 12 మద్యం దుకాణాలకు 364 ధరఖాస్తులు

గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నూతన ఎక్సైజ్ సంవత్సరానికి గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి, కొత్తగూడ, గంగారం మండలాల్లోని 12 మద్యం దుకాణాలకు 364 ధరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. నూతన ఎక్సైజ్ సంవత్సరానికి (2025-2027) గాను మద్యం దుకాణాల లైసెన్సు పొందేందుకు గత నెల 29 నుండి ప్రభుత్వం ధరఖాస్తుల స్వీకరణ చేపట్టి ఈనెల 23 వరకు కొనసాగించింది. కాగా గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 12 మద్యం దుకాణాలకు సంబంధించి కేసముద్రం(1) జనరల్ క్యాటగిరి దుకాణానికి 45 ధరఖాస్తులు, నం.2 ఎస్టీ క్యాటగిరి దుకాణానికి 34, నం.3 ఎస్సి క్యాటగిరి దుకాణానికి 31, నం.4 జనరల్ క్యాటగిరి దుకాణానికి 42 ధరఖాస్తులు, ఇనుగుర్తి ఎస్సి క్యాటగిరి దుకాణానికి 39, గూడూరు మండలంలోని గుండెంగ (జనరల్) దుకాణానికి 21, గూడూరులోని ఎస్టీ క్యాటగిరికి సంబంధించి నం.1 దుకాణానికి 18, నం.2 దుకాణానికి 18, నం.3 దుకాణానికి 17 ధరఖాస్తులు అందగా కొత్తగూడ (ఎస్టీ) నం.1 దుకాణానికి 37, నం.2 దుకాణానికి 40, గంగారం దుకాణానికి(ఎస్టీ) 22 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈనెల 27న డ్రా సిస్టం ద్వారా ధరఖాస్తుదారులకు దుకాణాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

## అల్ఫోర్స్‌లో కెమిస్ట్రీ వీక్ సంబరాలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

విద్యా రంగంలో రసాయన శాస్త్రానికి చాలా విశిష్టత ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో నిర్వహించిన సమా వేశానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రిన్సిపాల్ రచయిత డాక్టర్ కెప్టెన్ బి.మధు సూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రసా యన అణువులు అద్భుత రసాయన, భౌతిక ధర్మాలతో మన జీవనశైలిని సులభతరం చేస్తున్నాయన్నారు. రసాయన శాస్త్రంలో అనేక పరమాణు అణువుల లోతుల్లో దాగిన రహస్యాలను అర్థం చేసుకోవాలని, ఆ విషయాలను చాలా సంగ్రహాంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకున్నట్లయితే అనేక ఆవిష్కరణలకు బీజం వేయవచ్చని తెలిపారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి రసాయన శాస్త్రంలో నూతన అధ్యాయాలకు శ్రీకారం చుట్టాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, రసాయనశాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం అక్టోబర్ 25 ప్రభాతవార్త



డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను, పెండిగ్‌కు గల కారణాలను సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహరిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం సేకరించాలని సూచించారు. చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని. సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని అన్నారు. పోక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్.ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్ లో వున్న ట్రాఫిక్ జరిమానాదారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చోరీలకు పాల్పడిన కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించొద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సూచించారు. ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వెస్ట్ జోన్ డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీ చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.



# పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

**- చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2002ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002 -07 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు.అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3కోట్ల 33లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఎ జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఎ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎఈఆర్ఓల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, బిఎల్ఓ లు బిఎల్ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరిఖిఏఖి ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి,డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 25:



మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో శంకర నేత్రాలయ ఎం ఇ ఎస్ యు హైదరాబాద్ మరియు సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని శనివారం ములుగు జిల్లా కలెక్టర్ టీ. దివాకర టీఎస్ సందర్శించారు. శిబిరం లో చికిత్స చేయిం చుకోవడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. . కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. తన సొంత ఊరి కోసం హీరో సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు. ప్రతి ఒక్కరు సంజోష్ చేస్తున్న సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు . అనంతరం సంజూష్ మాట్లాడుతూఇప్పటి వరకు కంటి చూపు పొర చికిత్స పరీక్షల కోసం 590 మంది పరీక్షలు చేయించుకున్నారని, వారిలో 110 మంది శస్త్ర చికిత్సకు అర్హులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా నిర్వాహకులు సంజోష్, ఉపేంద్ర రాచపల్లి,పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్న ఆర్డీవో..!

బచ్చన్నపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :

జనగామ ఆర్డివో హైకోర్టు ఉత్తరువులను ఉల్లంఘిస్తూ విచారణలో ఉన్న ప్రతిపాదిత నేషనల్ హైవే-365బి బచ్చన్నపేట బైపాస్ రోడ్డుకు సంబంధించి తేదీలేని అదనపు ప్రజా ప్రకటన జారీ చేశారని బియ్యా లింగయ్య, బుర్ర భాస్కర్, వడ్డేపల్లి వెంకట్‌రెడ్డి, సందెల్ల మల్లయ్యలు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామం మధ్యలో నుండి ప్రతిపాదించబడిన నేషనల్ హైవే 365బి బచ్చన్నపేట బైపాస్ రోడ్డు అలైన్మెంట్‌కు సంబంధించి 3ఎ నోటిఫికేషన్‌పై కొందరు గ్రామస్థులు వేసిన కేసు డబ్లుపి 39382 ఆఫ్ 2022లో సంబంధిత అధికారులను యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశించినప్పటికి అట్టి హైకోర్టు ఉత్తరువులను బేఖాతర్‌చేస్తూ జనగామ ఆర్‌డివో తేదీలేని అదనపు ప్రజాప్రకటన జారీ చేశారన్నారు. ప్రజాప్రకటనను గ్రామపంచాయతి కార్యాలయం నోటిసుబోర్డ్‌లో ఈ నెల మూడో వారం నుండి ప్రదర్శనకు పెట్టారని తెలిపారు. ఈ ప్రజా ప్రకటనకు ఏ తేది నుండి 60రోజులు గడువు లెక్కించాలని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారన్నారు. ఈ చర్య చట్టవిరుద్ధమని, కోర్టు ఆదేశాల ఉల్లంఘన చేస్తూ దౌర్జన్యంగా తమ భూములను స్వాధీనం చేసుకోవడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ తేదీలేని అదనపు ప్రజాప్రకటనపై ఆర్‌డివో వెంటనే స్పష్టమైన వివరణ ఇవ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసికోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారని వారు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం భారీ సైకిల్ ర్యాలీ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



ములుగులో పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఐదు గంటలకు జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది, ములుగు యువత సమన్వయంతో ఘనంగా ములుగు జిల్లా కేంద్రంలో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది.ఈ ర్యాలీ ములుగు పట్టణంలోని జిల్లా సాయుధ బలగాల కేంద్రం నుండి మొదలై ప్రభుత్వాసుపత్రి చౌరస్తా మీదుగా సాధనా స్కూల్ యూటర్న్ వరకు కొనసాగి తిరిగి సాయుధ బలగాల కేంద్రం వద్దకు కొనసాగింది.అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఈ సైకిల్ యాత్ర కొనసాగింది.ఈ కార్యక్రమానికి డీఎస్పీ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించి తాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ములుగు జిల్లా ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ఇప్పటి ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు ఇవన్నీ ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు సిఐ సురేష్, ఆర్ఐలు స్వామి, సంతోష్, తిరుపతి, వెంకటనారాయణ, ములుగు ఎస్హెచ్ఓ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐలు, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.